జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | ఆదివారం 22 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 58 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నాణ్యమైన ప్రసాదాన్ని
# అందించాలి



- భక్తుల నమ్మకాన్ని కాపాడాలి.. కల్తీ నివారించాలి
- దేశంలోనే తిరుమలలో అడ్వా టెస్టింగ్ కోసం హై--టెక్ ల్యాబ్
- అత్యాధునిక ఫుడ్ అనాలసిస్ ల్యాబ్ ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు
- కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే కోట్లాది మంది భక్తుల నమ్మకం, విశ్వాసాలను మరింత పెంచేలా... ఆరోగ్య భద్రతే ధ్యేయంగా టీటీడీ మరో చారిత్రాత్మక అడుగు వేసింది

**తిరుమల**

భక్తుల నమ్మకానికి చిన్నపాటి విఘాతం కూడా కలిగించకూడదని.. వారి నమ్మకాన్ని కాపాడేలా నిరంతరం కషి చేస్తూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాన్ని, తాగునీటిని అందించేందుకు టెక్నాలజీని వినియోగిస్తూ చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం సూచించారు. కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే కోట్లాది మంది భక్తుల నమ్మకం, విశ్వాసాలను మరింత పెంచేలా... ఆరోగ్య భద్రతే ధ్యేయంగా టీటీడీ మరో చారిత్రాత్మక అడుగు వేసింది. స్టేట్ ఫుడ్ - మిగతా3లో



## భారత వైఖరిని మోదీ చెప్పారు

- యుద్ధంపై భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- 'చర్చలు, దౌత్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలని మోదీ చెప్పారు
- ప్రపంచం సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది
- మీకు తెలుసు, ప్రస్తుతం ప్రపంచంలో యుద్ధం జరుగుతోంది
- ఉద్రిక్తతలు తగ్గించేందుకు దౌత్య ప్రయత్నాలు చేయాలి


## విమాన ప్రయాణికులపై
# యుద్ధ ప్రభావం పడనివ్వం

- కేంద్ర పౌర విమానయాన శాఖ రామ్మోహన్ నాయుడు
- ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ
- యుద్ధం కారణంగా విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలపై ప్రభావం కచ్చితంగా ఉంటుంది
- అయితే ఆ భారాన్ని ప్రయాణికులకు బదిలీ చేయకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం



**అమరావతి**

ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల ప్రభావం విమానయాన రంగంపై ఉన్నప్పటికీ, ఆ ఆర్థిక భారాన్ని ప్రయాణికులపై పడకుండా చూసేందుకు కట్టుబడి ఉన్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. యుద్ధం కారణంగా విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరలపై ప్రభావం కచ్చితంగా ఉంటుందని, అయితే ఆ భారాన్ని ప్రయాణికులకు బదిలీ - మిగతా3లో



## ఇరాన్‌పై దాడులను ఖండించడంలో మోదీ సర్కార్ విఫలం

- ఇది పిరికితనానికి, ద్రోహానికి నిదర్శనం
- కాంగ్రెస్ ఘాటు విమర్శలు
- ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఖండించడంలో మోదీ ప్రభుత్వం విఫలం
- ఇది భారత నాగరికత విలువలకు ద్రోహం చేసినట్లే- కాంగ్రెస్ విమర్శలు

## లక్ష ఉద్యోగాలతో ఏపీలో
# అతిపెద్ద స్టీల్ ప్లాంట్

- శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- లక్ష ఉద్యోగాలతో భారీ ప్రాజెక్టు
- ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్నే మార్చగలదని నిపుణులు అంచనా
- సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో 5,465 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగనుంది



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ ముందడుగు పడుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు గత 21 నెలలుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు ఉత్పాదక సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎంఎన్ఎస్ ఇండియా), రాష్ట్రంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఈనెల - మిగతా3లో

## అమెరికాకు ఆ అవకాశం ఇస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయ్

- బ్రిటన్‌కు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్
- 'ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న ఈ యుద్ధంలో భాగం కావాలని బ్రిటన్ ప్రజల్లో అధిక శాతం మంది కోరుకోవడం లేదు.



- ప్రధాని స్టార్మర్ మాత్రం సొంత ప్రజల అభిప్రాయాన్ని విస్మరించి, ఇరాన్‌పై దాడికి యూకే స్థావరాలను వినియోగించుకునే అవకాశం ఇస్తున్నారు
- తద్వారా ఆయన బ్రిటిష్ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్నారు

## కేరళలో మరోసారి
# షిగెల్లా కలకలం

- 12మందికి పాజిటివ్- ఒక చిన్నారి మృతి!
- షిగెల్లా కేసులు పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన
- తాజాగా 12 మందికి వైరస్ సోకినట్టు వెల్లడి
- ఆరోగ్య శాఖ, గ్రామపంచాయతీ అప్రమత్తం
- నివారణ చర్యలు ముమ్మరం





## స్వేచ్ఛా నౌకాయానం, సముద్ర మార్గాల భద్రత ముఖ్యం

- ఇరాన్ అధ్యక్షుడితో ప్రధాని మోదీ
- ఇరాన్ అధ్యక్షుడు పెజిష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని
- ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలిపిన పీఎం
- పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పుతాయని ఆశిస్తున్నాను
- ప్రాంతీయ స్థిరత్వాన్ని దెబ్బతీసే మౌలిక సదుపాయాలపై దాడులను ఖండించాను."

## సామాన్య భక్తుడిలా సీఎం చంద్రబాబు
# శ్రీవారి దర్శనం

- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా వెళ్లిన చంద్రబాబు
- మనవడు దేవాన్‌ఈష పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళం
- భక్తులకు అన్న ప్రసాదం వడ్డించిన సీఎం చంద్రబాబు దంపతులు

**తిరుమల**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తన మనవడు దేవాన్‌ఈ?ష జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల విచ్చేసిన సీఎం కుటుంబం, భక్తిశ్రద్ధలతో శ్రీవారిని కొలుచుకున్నారు. ముఖ్యమంత్రి వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, తనయుడు, మంత్రి నారా లోకేష్, మనవడు దేవాన్‌ఈ?ష ఉన్నారు. దర్శనం అనంతరం టీటీడీ వేద పండితులు సీఎం కుటుంబానికి వేదాశీర్వచనమిచ్చారు. టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. దేవాన్‌ఈ?ష పుట్టినరోజు సందర్భంగా సీఎం కుటుంబం - మిగతా3లో



# లక్ష ఉద్యోగాలతో ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్

-మొదటిపేజీ తరువాయి
23వ తేదీన (సోమవారం) ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులతో కలిసి భూమిపూజ చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్నే మార్చగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు. సుమారు రూ.1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో 5,465 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మొత్తం రెండు దశల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయనున్నారు. తొలిదశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, ఈ ప్లాంట్ ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తుంది. దేశీయంగా పెరుగుతున్న ఉక్కు డిమాండ్‌ను అందుకోవడంలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషించనుంది.



**అనుబంధంగా క్యాప్టివ్ పోర్టు.. మరో 6,000 ఉద్యోగాలు**

ఈ భారీ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా ఏఎంఎన్ఎస్ ఇండియా సంస్థ ప్రత్యేకంగా ఒక క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మించనుంది. ఇందుకోసం అదనంగా రూ.11,198 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 316 ఎకరాల్లో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ పోర్టును అభివృద్ధి చేస్తారు. ఈ పోర్టు నిర్మాణం ద్వారా మరో 6,000 మందికి ఉపాధి లభించనుంది. ఈ స్టీల్ ప్లాంట్, క్యాప్టివ్ పోర్టు రాకతో విశాఖ ఎకనమిక్ రీజియన్ ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా (హబ్) రూపాంతరం చెందనుంది.

**ప్రభుత్వం సంపూర్ణ సహకారం**

ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోంది. పరిశ్రమకు అవసరమైన నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను శరవేగంగా కల్పిస్తోంది. ప్లాంట్‌ను జాతీయ రహదారి–16తో అనుసంధానించేందుకు 4 లేన్ల రహదారి విస్తరణ పనులను కూడా ప్రభుత్వం చేపట్టింది.

**సీఎం పర్యటన వివరాలు**

సోమవారం జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఆయన అమరావతి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం రాజయ్యపేటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3:40 గంటలకు ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించి, ఏఎంఎన్ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ నమూనాను పరిశీలిస్తారు. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించి, అవగాహన ఒప్పందాల కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిశాక తిరిగి అమరావతికి పయనమవుతారు. ఈ భూమిపూజ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు అనిత, టి.జి. భరత్, ఎంపీ సి.ఎం. రమేశ్ సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# ఆస్తుల లొల్లికి ఫుల్ స్టాప్... కామానా....

**విజయవాడ :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలో ఆస్తుల చిచ్చు మరోసారి బహిర్గతమైంది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన సోదరి షర్మిల, తల్లి విజయమ్మలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ లో వేసిన పిటిషన్‌కు కౌంటర్‌గా విజయమ్మ శుక్రవారం ఒక కీలక అఫిడవిట్‌ను దాఖలు చేశారు. " వైఎస్సార్ బ్రతికున్నంత వరకు ఆస్తుల పంపకం జరగలేదు.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని ఆమె ఈ అఫిడవిట్ ద్వారా స్పష్టం చేశారు. విజయమ్మ తన అఫిడవిట్‌లో జగన్ వాదనలను పూర్తిగా తప్పుపట్టారు. 2009లో వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే . ఆస్తుల పంపకం ఎప్పుడూ అధికారికంగా జరగలేదన్నారు. తన మనవలు, మనవరాళ్లు నలుగురికి ఆస్తులను సమానంగా పంచాలన్నదే వైఎస్సార్ ఉద్దేశ్యం, ఆజ్ఞ అని ఆమె అఫిడవిట్‌లో పేర్కొన్నారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు, ఎంఓయూ లో లేని బెంగళూరులోని యలహంక ఇల్లు కూడా షర్మిలదేనని, అది వైఎస్సార్ ఆజ్ఞ అని తెలిపారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి అంటే షర్మిల పిల్లలకు అన్యాయం చేశాడని, ఇప్పటికైనా వారికి న్యాయం చేస్తాడని తల్లిగా ఆశిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ అఫిడవిట్‌ను వైఎస్ విజయమ్మ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ లో సమర్పించారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్ల బదిలీకి సంబంధించి జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆమె ఈ వివరణ ఇచ్చారు. ఈ పత్రాన్ని నోటరీ చేయించి, అధికారికంగా ట్రిబ్యూనల్‌కు అందజేశారు. షర్మిల ఆస్తుల కోసం పాకులాడుతోందంటూ జరుగుతున్న ప్రచారాన్ని విజయమ్మ తీవ్రంగా ఖండించారు. షర్మిల వద్ద ఉన్న ఆస్తులు జగన్ ఇచ్చినవి కావు, అవి ఆమెకు రావాల్సిన వాటా మాత్రమే అని స్పష్టం చేశారు. అలాగే తనను బినామీగా చిత్రీకరించవద్దని, దేవుడి సాక్షిగా తాను చెబుతున్నవన్నీ వాస్తవాలేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అసత్య ప్రచారాలను మానుకోవాలని మీడియాను వేడుకున్నారు. గతంలో వైఎస్ జగన్, షర్మిల మధ్య జరిగిన ఎంఓయూ ప్రకారం కొన్ని ఆస్తులను బహుమతిగా ఇస్తానని జగన్ పేర్కొన్నారు. వైఎస్ ఫ్యామిలీ ఆస్తులపై ఇంటాబయటా పెద్ద రచ్చ జరుగుతోంది. పలువురు వైసీపీ నేతలు ఈ అంశంపై ప్రెస్ మీట్లు పెట్టి షర్మిలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫిడవిట్ ద్వారా ఆస్తులపై వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించారు. ఇందులో అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. వైఎస్సార్ మరణించే వరకు ఉన్న ఆస్తులన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులే అని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఇప్పటివరకు అసలు జరగలేదని ఆమె కుండబద్దలు కొట్టారు. జగన్ ఎంవోయూరాసింది కూడా షర్మిల హక్కును గుర్తించేనని, అది ఏమాత్రం దానం కాదని ఆమె స్పష్టం చేశారు. వైసీపీ నేతలు మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని విజయమ్మ గోబెల్స్ ప్రచారంగా అభివర్ణించారు. షర్మిలకు జగన్ వేల కోట్లు ఇచ్చారని ప్రచారం చేయడంపై ఆమె తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటి వరకు ఇచ్చిన డబ్బు ఆస్తి పంపకం కాదని, వ్యాపార లాభాల నుంచి ఇచ్చిన డివిడెండ్ మాత్రమేనని ఆమె క్లారిటీ ఇచ్చారు. "నిజం ఏమిటో నా దేవుడికి, నా కొడుక్కి తెలుసు" అని అనడం ద్వారా విజయమ్మ ఒక తల్లిగా జగన్ మనస్సాక్షిని తట్టిలేపే ప్రయత్నం చేశారు. తన మేనల్లుడికి, మేనకోడలికి (షర్మిల పిల్లలకు) జగన్ అన్యాయం చేస్తున్నాడని ఆవేదన చెందారు. సరస్వతి సిమెంట్స్‌తో పాటు బెంగళూరులోని యలహంక ప్యాలెస్ కూడా షర్మిలదేనని ఆమె తేల్చి చెప్పారు. రాజకీయ ప్రయోజనాల కోసం తన కుటుంబాన్ని వాడుకోవద్దని ఆమె మీడియాను కోరారు. అసత్యాలు ప్రచారం చేస్తున్న వారెవరైనా సరే, దేవుడి న్యాయమే అంతిమమని ఆమె పేర్కొనడం ద్వారా నైతిక పైచేయి సాధించే ప్రయత్నం చేశారుఈ అఫిడవిట్ ద్వారా విజయమ్మ ఒక ముఖ్యమైన సాక్షిగా మారారు. రేపు కోర్టులో ఆస్తుల వివాదం నడిచినప్పుడు, వైఎస్సార్ బతికున్నప్పుడు ఉన్నవన్నీ కుటుంబ ఆస్తులేనని ఆమె చెప్పిన మాటలు జగన్‌కు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. షర్మిల ఒంటరిగా పోరాడుతుందనే భావన కలగకుండా, కుటుంబ పెద్దగా విజయమ్మ ఆమె పక్షాన నిలిచారు. వైఎస్సార్ ఆశయం ప్రకారం నలుగురు మనవలకు సమాన వాటా దక్కాలనే పాయింట్‌ను ఆమె బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. "దేవుని సాక్షిగా నేను రాసినవన్నీ వాస్తవాలే" అని ముగించడం ద్వారా విజయమ్మ ఈ వివాదానికి అత్యున్నత ప్రాధాన్యతను ఇచ్చారు. అధికార బలంతోనో, అబద్ధపు ప్రచారాలతోనో గెలవాలని చూసేవారికి ఆమె పరోక్షంగా చురకలు అంటించారు. వైఎస్ కుటుంబంలో ఆర్థిక చిచ్చు ఇప్పట్లో తగ్గేలా లేదు. వైయస్ కుటుంబ ఆస్తుల వివాదంలో తల్లి విజయమ్మ తాజాగా వేసిన అఫిడవిట్ ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారుతుంది. తన సొంత కుమారుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి.. తన మనవలైన షర్మిల పిల్లలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడంటూ ఆమె నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో అఫిడవిట్ దాఖలు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికున్నంతవరకు ఆస్తుల పంపకం జరగలేదని.. ఉన్నవన్నీ ఉమ్మడి కుటుంబ ఆస్తులేనని ఆమె తేల్చి చెప్పారు. తన నలుగురు మనవలు, మనవరాళ్లకు ఆస్తులను సమానంగా పంచాలన్నదే రాజశేఖర్ రెడ్డి ఆఖరి కోరికగా, ఆజ్ఞగా ఆమె గుర్తు చేశారు. కొంతకాలంగా వైఎస్ కుటుంబంలో ఆస్తి వివాదం జరుగుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు ఇతర ఆస్తుల విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో విజయమ్మ తన కుమార్తె షర్మిలకు అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జగన్మోహన్ రెడ్డి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. తన తల్లి షేర్ ను చెల్లెలు షర్మిల దక్కించుకోవడంపై పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గత కొద్దిరోజులుగా వాదనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో విజయమ్మ అఫీడవిట్ దాఖలు చేశారు. జగన్ తన మేనల్లుడు, మేనకోడలికి దక్కాల్సిన వాటాలు ఇవ్వకుండా మోసం చేయడం పై విజయమ్మ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సరస్వతి సిమెంట్స్ షేర్లతో పాటు యలహంక ఇల్లు కూడా షర్మిల దేనని.. ఇది వైయస్సార్ స్వయంగా ఇచ్చిన ఆదేశమని ఆమె స్పష్టం చేశారు. కేవలం రాజకీయ కారణాలతో లేదా ఇతర విభేదాలతో తన చెల్లెలి పిల్లలకు రావాల్సిన ఆస్తులను జగన్ అడ్డుకోవడం ధర్మం కాదని ఆమె ఆ ప్రత్యేక న్యాయస్థానానికి పేర్కొన్నారు. షర్మిల అడుగుతోంది కేవలం తన పిల్లల భవిష్యత్తు కోసం ఆమెకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటాయే తప్ప.. జగన్ ఇచ్చే బహుమతి కాదని కూడా తేల్చి చెప్పారు. జగన్ తన తల్లి మాటలను మన్నించి తన సోదరికి న్యాయం చేస్తారా? లేక ఈ వివాదం రాజకీయ రచ్చగా మారుతుందా? అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. అయితే, రాజకీయ కారణాలు, ఇతర విభేదాల వల్ల ఆ ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు జగన్ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించగా, అది తన హక్కు అని షర్మిల వాదిస్తున్నారు. ఇప్పుడు విజయమ్మ నేరుగా రంగంలోకి దిగి షర్మిల వైపు నిలబడటంతో ఈ వివాదం కొత్త మలుపు తిరిగింది.

# మంగళగిరి మోడల్ సాధ్యమేనా

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో యువనేత, మంత్రి నారా లోకేష్ తన పనితీరుతో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారు. గత ఎన్నికల్లో మంగళగిరి నుంచి రికార్డు మెజారిటీతో విజయం సాధించిన తర్వాత, నియోజకవర్గ అభివృద్ధి , ప్రజా సంక్షేమం విషయంలో ఆయన అనుసరిస్తున్న వ్యూహాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే, లోకేష్ సృష్టిస్తున్న ఈ స్టాండర్డ్ ను అందుకోవడంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం వెనుకబడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నారా లోకేష్ మంగళగిరిలో కేవలం ఒక ఎమ్మెల్యేగా కాకుండా, ఒక వ్యవస్థగా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. మంత్రిగా రాష్ట్రస్థాయి బాధ్యతల్లో అత్యంత బిజీగా ఉన్నప్పటికీ, తన నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అటు ఐటీ, విద్యాశాఖల మంత్రిగా సచివాల యంలో ఫైళ్లను క్లియర్ చేస్తూనే, ఇటు మంగళగిరిలోని పాఠశాలలకు ఆకస్మిక తనిఖీలకు వెళ్లడం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం వంటి చర్యల ద్వారా గ్రౌండ్ లెవల్‌లో బలమైన ముద్ర వేస్తున్నారు. పర్యటనల్లో ప్రోటోకాల్ ఆడంబరాలు లేకుండా సామాన్యుడిలా ప్రజల మధ్యకు వెళ్లడం ఆయన పనితీరులోని ప్రత్యేకత. లోకేష్ తనను తాను ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుకుంటున్న తరుణంలో, టీడీపీలోని చాలామంది ఎమ్మెల్యేలు మాత్రం పాత ధోరణిలోనే



సాగుతున్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కంటే వ్యక్తిగత ఆధిపత్యం, స్థానిక వివాదాలు మరియు కాంట్రాక్టుల చుట్టూ కొందరు నేతలు తిరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. లోకేష్ తరహాలో టెక్నాలజీని వాడుకోవడం లేదా సోషల్ మీడియా ద్వారా ప్రజలతో నిరంతరం టచ్‌లో ఉండటం వంటి అంశాలను వీరు లైట్ తీసుకుంటున్నారు. ఫలితంగా, కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, ఎమ్మెల్యేలు వివాదాల్లో చిక్కుకుంటున్నారు. లోకేష్ పనితీరును అందరూ అనుసరించాలని టీడీపీ హైకమాండ్ బహిరంగంగా ఆదేశాలు ఇస్తున్నట్లు కనిపిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలను మోటివేట్ చేయడంలో మాత్రం పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విశ్లేషణలు వస్తున్నాయి. బహుశా సీనియర్ ఎమ్మెల్యేల పనితీరును ఒక్కసారిగా మార్చడం సాధ్యం కాదన్న ఉద్దేశంతో అధిష్టానం ఉందేమో కానీ, లోకేష్ సాధిస్తున్న ఫలితాలను చూసైనా నేతలు మారాలన్న ఒత్తిడి క్యాడర్ నుంచి పెరుగుతోంది. లోకేష్ తన శాఖల్లో చూపిస్తున్న వేగాన్ని పార్టీ యంత్రాంగం మొత్తం అందిపుచ్చుకోలేకపోవడం ఒక లోపంగా కనిపిస్తోంది. రాజకీయాల్లో ఇప్పుడు వ్యక్తిగత ఇమేజ్ కంటే ప్రజాబలం ముఖ్యం. లోకేష్ తన ఇమేజ్‌ను మంగళగిరిలో చేసిన సేవా కార్యక్రమాల ద్వారా పెంచుకు న్నారు. కానీ, చాలామంది ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో కేవలం ఎన్నికల సమయంలోనే కనిపిస్తారన్న ముద్రను చెరిపేసుకోలేకపోతున్నారు. లోకేష్ సెట్ చేసిన స్టాండర్డ్స్ ఒక రకంగా టీడీపీ నేతలకు సవాల్‌గా మారాయి. ఆయన వేగాన్ని తట్టుకుని నిలబడాలంటే, ఎమ్మెల్యేలు తమ పనితీరును సమూలంగా మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నారా లోకేష్ ఇప్పుడు 'నెక్ట్స్ జనరేషన్' లీడర్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నారు. కేవలం లోకేష్ ఒక్కరు కష్టపడితే సరిపోదని, పార్టీలోని ఎమ్మెల్యేలందరూ అదే స్థాయిలో కష్టపడితేనే 2029 ఎన్నికల నాటికి టీడీపీ మళ్ళీ తిరుగులేని శక్తిగా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరి లోకేష్‌ను చూసి ఈ ఎమ్మెల్యేలు ఎప్పుడు చక్కబడతారో వేచి చూడాలి.

## నాణ్యమైన ప్రసాదాన్ని అందించాలి

-మొదటిపేజీ తరువాయి
ల్యాబొరేటరీ, ఊ అఐ సంయుక్తంగా టీటీడీ సహకారంతో రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వాటర్ – ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించారు. దేశంలోనే ఒక ఆలయం కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్ ఇదే కావడం విశేషమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ల్యాబ్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి ల్యాబ్ లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్ పనితీరు, సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీలో వాడే ముడి పదార్థాల నాణ్యతను ఏ స్థాయిలో విశ్లేషించవచ్చని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కెమికల్, మైక్రోబయాలజీ విభాగాలుగా దీనిని నిర్మించామని, 1981లో నీటి పరీక్షల కోసం చిన్నదిగా ప్రారంభమైన ఈ విభాగం, ఇప్పుడు నెలకు 1,000 నుండి 1,500 శాంపిళ్లను విశ్లేషించే స్థాయికి చేరడం పట్ల సీఎం సంతప్తి వ్యక్తం చేశారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి, ఇతర పదార్థాల కల్తీ నివారణకు తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కల్తీ జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. 2024 నవంబరులో చీఈఈఆ సంస్థ విరాళంగా అందించిన ఆధునిక యంత్రాల ద్వారా నెయ్యి స్వచ్ఛతను అత్యంత శాస్త్రీయంగా ఇక్కడే నిర్ధారించవచ్చని అధికారులు వెల్లడించారు. 2025 జూలై నుంచి నెయ్యి నాణ్యతపై విస్తత స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నామని, దీనివల్ల కల్తీకి ఏమాత్రం అవకాశం ఉండదని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ముడి పదార్థాల్లో ఉండగలిగే పురుగు మందుల అవశేషాలు, యాంటీ బయోటిక్స్, లెడ్, ఆర్సెనిక్ వంటి హెవీ మెటల్స్ కనుగొనే సామర్థ్యం ఉన్న పరికరాలను కూడా ఈ ల్యాబులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. బ్యాక్టీరియా గుర్తింపు కోసం ప్రత్యేకంగా క్లీన్ రూమ్, ఎయిర్ హ్యాండ్లింగ్ సిస్టమ్ వంటి భద్రతా ప్రమాణాలను చూసి ముఖ్యమంత్రి అభినందించారు. శ్రీవారి ప్రసాదాల పట్ల భక్తులకు ఉన్న అపారమైన నమ్మకాన్ని కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా అధికారులు పని చేయాలని స్పష్టం చేశారు. కేవలం ల్యాబ్ పరీక్షలకే పరిమితం కాకుండా, అన్నప్రసాద కేంద్రాల్లోని వంటశాలల శుభ్రతపై నిరంతర తనిఖీలు నిర్వహించి పరిశుభ్రతను నిర్ధారించాలని ఆదేశించారు. టీటీడీ తీసుకున్న ఈ చర్యలు శ్రీవారి ప్రసాదాల పట్ల మరింత నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. భక్తుల ఆరోగ్య రక్షణకు మాత్రమే కాకుండా, తిరుమలలో చేపట్టిన ఫుడ్ సేఫ్టీ చర్యలు దేశానికే ఒక ఆదర్శంగా నిలుస్తాయని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, టీటీడీ పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ఫుడ్ – సేఫ్టీ ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య భక్తుడిలా సీఎం చంద్రబాబు శ్రీవారి దర్శనం

-మొదటిపేజీ తరువాయి
ఒక రోజు అన్నదానానికి అయ్యే ఖర్చు రూ.44 లక్షలను అన్నదాన ట్రస్టుకు విరాళంగా అందజేశారు. దేవాన్ఈ?ష పుట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది విరాళమిచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం పాటిస్తోంది. దీంట్లో భాగంగా ఇప్పటివరకు 12 సార్లు విరాళమిచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో మహా ద్వారా ప్రవేశం ద్వారా నేరుగా ఆలయంలోకి వెళ్లే వెసులుబాటు ఉన్నప్పటికీ సామాన్య భక్తుని మాదిరిగానే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకున్నారు. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే శ్రీవారి దర్శనం చేసుకుంటున్న సీఎం... ఇప్పటికీ అదే ఆనవాయితీని పాటిస్తున్నారు. ఎప్పటిలా సామాన్య భక్తుని మాదిరిగానే శ్రీవారి పట్ల తనకున్న భక్తిని చాటుకున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం నుంచి కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నదాన కాంప్లెక్స్ కు వెళ్లిన సీఎం కుటుంబం, అక్కడ భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల మాడ వీధుల్లో ముఖ్యమంత్రి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో భక్తులు ఆయన్ను చూసి ఉత్సాహంగా పలకరించారు. సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పక్కన పెట్టి మరీ భక్తుల వద్దకు వెళ్లిన సీఎం, వారితో కరచాలనం చేస్తూ ఫోటోలు దిగారు. ఓ భక్తురాలు తన వద్దనున్న కరుంగళి మాలను సీఎంకు బహుకరించారు. దానిని ముఖ్యమంత్రి అప్యాయంగా స్వీకరించారు. లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. లడ్డూ ప్రసాదం చాలా బాగుందని భక్తులు సంతప్తి వ్యక్తం చేశారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని భక్తులు కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఇప్పటికే ఏర్పాటు చేశామని, త్వరలోనే ఏఐ టెక్నాలజీ ద్వారా శ్రీవారి దర్శనం మరింత సులభతరం, త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

## విమాన ప్రయాణికులపై యుద్ధ ప్రభావం పడనివ్వం

-మొదటిపేజీ తరువాయి
చేయకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఈ విషయంపై పౌర విమానయాన, విదేశాంగ, పెట్రోలియం శాఖలతో కలిసి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నామని, విమానయాన సంస్థల నుంచి కూడా నిరంతరం ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నామని ఆయన వివరించారు. దీంతో పాటు ప్రయాణికులకు అనుకూలంగా పలు కొత్త చర్యలను కూడా రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. ఇకపై విమానాల్లో 60 శాతం సీట్లను ఎలాంటి అదనపు రుసుము లేకుండా ఉచితంగా ఎంచుకునే వెసులుబాటు కల్పించాలని విమానయాన సంస్థలను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే, క్రీడా పరికరాలు, సంగీత వాయిద్యాలను తరలించే విషయంలో మరింత సరళంగా వ్యవహరించాలని, పెంపుడు జంతువుల ప్రయాణానికి సంబంధించి స్పష్టమైన విధానాలను ప్రవేశపెట్టాలని సూచించారు. విమానాల ఆలస్యం, రద్దు వంటి సందర్భాల్లో ప్రయాణికులకు అందాల్సిన పరిహారం, వారి హక్కులపై అవగాహన పెంచేందుకు ప్రాంతీయ భాషల్లోనూ విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు. పశ్చిమాసియాలోని కొన్ని విమానాశ్రయాలు ప్రస్తుతానికి పనిచేయడం లేదని, అయినా కీలక మార్గాల్లో ప్రయాణాలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యానికే తమ తొలి ప్రాధాన్యత అని ఆయన పునరుద్ఘాటించారు.

## జగన్ కుమారుతున్న వ్యూహకర్తలు

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం తన రాజకీయ ప్రస్థానంలో అత్యంత కీలకమైన వ్యూహకర్తల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. గత ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, పార్టీని గాడిలో పెట్టేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు ఒక కొలిక్కి రావడం లేదు. 2019లో అఖండ విజయానికి కారకుడైన ప్రశాంత్ కిషోర్‌ను దూరం చేసుకున్న ఐప్యాక్ పై భారం వేసిన జగన్, ఫలితాల తర్వాత వారిని పూర్తిగా పక్కన పెట్టేశారు. ఎన్నికలకు ముందు ఐప్యాక్ కార్యాలయానికి వెళ్లి మనం సుదీర్ఘ కాలం కలిసి ప్రయాణం చేద్దాం అని చెప్పిన జగన్, ఫలితాల షాక్‌తో నిర్ణయాన్ని మార్చుకున్నరా?.ఐప్యాక్ నిష్క్రమణ తర్వాత వైసీపీ శిబిరంలో పలువురు వ్యూహకర్తల పేర్లు వినిపించాయి. ముఖ్యంగా బీజేపీ కోసం పనిచేసిన అనుభవం ఉన్న శంతను సింగ్ వంటి వారిని లైన్‌లోకి తెచ్చినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత మరికొందరు జాతీయ స్థాయి కన్సల్టెంట్లను సంప్రదించినా, జగన్ తీరు , ఆయన ఆలోచనా విధానానికి అనుగుణంగా ఎవరూ ఇమడలేకపోతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది. తాజాగా ఈషా సింగ్ అనే యువ వ్యూహకర్త పేరు తెరపైకి వచ్చింది. ఈమె గతంలో పలువురు ప్రముఖులకు సోషల్ మీడియా, పొలిటికల్ బ్రాండింగ్ విభాగాల్లో పనిచేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె నేతృత్వంలో వైసీపీకి కొత్త ఇమేజ్ ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. జగన్ మోహన్ రెడ్డి మనస్తత్వం ప్రకారం ఆయన ఒకసారి నమ్మితే పూర్తి బాధ్యతలు అప్పగిస్తారు, కానీ ఆశించిన ఫలితాలు రాకపోతే అంతే వేగంగా నిర్ణయాలు తీసుకుంటారు. ఆయనకు కేవలం డేటా మాత్రమే కాదు, తన వ్యక్తిత్వాన్ని , క్షేత్రస్థాయి క్యాడర్ భావోద్వేగాలను ప్రతిబింబించే వ్యూహాలు కావాలి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వ్యూహకర్తలు కేవలం సోషల్ మీడియా మేనేజ్‌మెంట్‌కు పరిమితమవుతున్నారే తప్ప, ప్రత్యర్థి కూటమిని ఢీకొట్టే బలమైన రాజకీయ అజెండాను సృష్టించడంలో విఫలమవుతున్నారనే అభిప్రాయం ఉంది. ప్రస్తుత గందరగోళ పరిస్థితుల్లో, కొత్తవారు ఎవరూ నిలదొక్కుకోలేకపోతుండటంతో.. వైసీపీ చివరకు తన పాత మిత్రుడు ప్రశాంత్ కిషోర్ వైపే మళ్ళీ మొగ్గు చూపే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అప్పట్లో పీకే ఇచ్చిన క్షేత్రస్థాయి రిపోర్టులు, అభ్యర్థుల ఎంపికలో ఆయన సలహాలు జగన్‌కు బాగా కలిసి వచ్చాయి.

## ముస్లిం సోదరులకు రంజాన్ శభాకాంక్షలు .కాటసాని ఓబుల్ రెడ్డి

**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 21 :**



బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి గారు......

బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారి స్వగృహంలో పెద్ద ఎత్తున హాజరు అయిన ముస్లిం సోదరులు......

రంజాన్ మాసం అనేది

ఆత్మపరిశుద్ధి, ఉపవాస దీక్షలు, దానం, సహనం, భక్తి భావాలకు ప్రతీక.

నెలరోజుల పాటు కఠిన ఉపవాసం పాటించిన అనంతరం జరుపుకునే పవిత్ర పండుగ ఈద్-ఉల్-ఫితర్ మనందరికీ ఆనందం, ఐక్యత, శాంతిని అందించాలి.

సమాజంలో సోదరభావం పెంపొందిస్తూ

ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షిస్తూ...

రంజాన్ ముబారక్ ??

మీ కాటసాని ఓబుల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి,

వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం.....ముస్లిం సోదరులకు రంజాన్ శభాకాంక్షలు .కాటసాని ఓబుల్ రెడ్డి

## ఆపదలో అభయహస్తం.. బాధితుడికి తెదేపా భరోసా!

### వైద్య ఖర్చుల కోసం రూ.5,000 అందజేసిన కణితి మధు

### ఎమ్మెల్యే శిరీషా భాస్కర్ చొరవతో మెరుగైన చికిత్స



**ఎటపాక, మార్చి 21 (ప్రజాజ్యోతి):**తెలుగుదేశం పార్టీ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తుందని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు తెలిపారు. ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ బూరుగువాయి గ్రామానికి చెందిన నూప వినోద్ కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కణితి మధు ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు తనను సంప్రదించగా, తక్షణమే ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్‌కు సమాచారం అందించామని తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. గత వారం రోజులుగా ఎమ్మెల్యే పర్యవేక్షణలో బాధితుడు చికిత్స పొందుతున్నాడని వివరించారు. ఈ సందర్భంగా సహాయం అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని కణితి మధు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కూనవరంలో ఘనంగా రంజాన్ వేడుకలు

### మతసామరస్యానికి ప్రతీకగా సేమియా విందు

### అందరినీ ఆహ్వానించి ఆత్మీయంగా ఆతిథ్యం





**కూనవరం, మార్చి 21 (ప్రజా జ్యోతి):**పోలవరం జిల్లా కూనవరం మండలంలో రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాత మసీద్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు .ప్రార్థనల అనంతరం కొత్త మసీదు వద్ద కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని ఆహ్వానించి ఆత్మీయంగా సేమియా విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, ఆత్మీయులు,బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనవరం ముస్లిం సోదరులు కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజే శారు. మత సౌహార్దం, ఐక్యతను చాటిన ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఉపాధ్యాయ ఉద్యమ ధ్రువతార

## అప్పారి వెంకటస్వామికి ఘన నివాళి యుటియఫ్



**మార్చి 21 ( ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి )** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాయ ఉద్యమ దిగ్గజం అమరజీవి అప్పారి వెంకటస్వామి 26 వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వీవర్స్ కాలని ప్రాంగణంలో ఎమ్మిగనూరు మండల రూరల్ మరియు పట్టణ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీనియర్ నాయకులు దుబ్బన్న ,కె.నాగరాజు గార్లు మరియు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల శాఖ అధ్యక్షులు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో యుటియఫ్ రాష్ట్ర పూర్వపు సహాధ్యక్షులు నాగమణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారి నాగరాజు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.రామాంజినేయులు, రూరల్ మండల అధ్యక్షులు అరేకంటి భాస్కర్, మండల ప్రధానకార్యదర్శి గురుస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల కోసం అప్పారి వెంకటస్వామి తన 18 సంవత్సరాల ఉపాధ్యాయ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదిలేసి, యుటిఎఫ్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. 1974 లో యుటియఫ్ సంఘం స్థాపించినప్పటి నుండి సుమారు రెండున్నర దశాబ్దాల పాటు ఆయన చూపిన నిబద్ధత, చేసిన త్యాగం నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. అప్పారి యుటియఫ్ సంఘాన్ని స్థాపించి రజతోత్సవాలు జరిపారని ,రెండవతరం నాయకులు స్వర్ణోత్సవాలను జరిపారని అదే స్ఫూర్తి తో ప్రస్తుతం నాయకత్వం వహిస్తున్న మూడవ తరం నాయకులు వజ్రోత్స వాలను జరిపే విధంగా ఉద్యమ స్ఫూర్తితో పనియాలని పిలుపునిచ్చారు.అప్పారి లాంటి మహనీయులు చేసిన త్యాగం,పోరాట ఫలితమే నేటి ఉపాధ్యాయులు హక్కులను మరియు ఫలితాలను పొందుతున్నారని, ఆయన స్ఫూర్తి తో ప్రతి యుటియఫ్ కార్యకర్త, ఉపాధ్యాయుడు ఉద్యోగ ఉపాధ్యాయ హక్కులకోసం పోరాడుతు, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో యుటియఫ్ సీనియర్ నాయకులు కె.నాగరాజు, దుబ్బన్న, శంకర్ నాయక్,కె.విజయ్ కుమార్,బి.నాగరాజు, బసవరాజు, సుశీలమ్మ, జయమ్మ మరియు యుటియఫ్ కార్యకర్తలు యస్.విజయకుమార్, క్రిష్ణారావు, గోవిందరావు , కిరణ్ ,శివ మరియు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా రంజాన్ పండగా





**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 21 :** రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని బనగానపల్లె పట్టణంలో అవుకు రోడ్డు ఎస్ ఆర్ బి స్ కాలనీలో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు. నెల రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో పవిత్ర రంజాన్ నెలను విజయవంతంగా ముగించుకోవడం ఎంతో ఆనందదాయకం. ప్రవక్త మహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన మార్గాన్ని అనుసరిస్తూ, జకాత్ ద్వారా అవసరంలో ఉన్న సాటి ఆదుకోవడం ముస్లిం సమాజంలోని మానవత్వానికి గొప్ప నిదర్శనం. అల్లాహ్ కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని కోరుకుంటూమౌలానా షహిదుల్లా సాబ్ ఆధ్వర్యంలో 10 గంటల కు అల్లాహ్ అక్బర్ అల్లాహు అక్బర్ అంటూ సామూహికంగా కాలినడకన ఈద్గాకు వెళ్లారు ఈద్గాలో దాదాపు2200 మంది ముస్లిం సోదరులు సామూహికంగా 10 గంటలకు పది నిమిషాలకు నమాజ్ చేయడం మైనదిసామూహికంగా ప్రపంచ శాంతి కోసం, సర్వ మానవాళి శ్రేయస్సు కోసం, సమాజ హితం కోసం, దేశం కోసం అల్లాతో దువా చేశారు ఈ సందర్భంగా పండగ సందేశాన్నిస్తూ సర్వజనులు సంస్కారవంతమైన మార్గంలో ఆధ్యాత్మిక మార్గంలో సేవా మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు, తరావి నమాజ్, దానధర్మాలు, ఖురాన్ చదవడం మొదలగు చేసుకున్నటువంటి పుణ్యాలకు ప్రతిఫలం అల్లా ఇచ్చే రోజు రంజాన్ పండగ దినం అన్నారు అయితే బంధుత్వాలను తెగదింపులు చేసుకున్న అమ్మ నాన్నను దూరం చేసుకున్న వాళ్ల కుళ్ళు కుతంత్రాలు పెట్టుకున్న వాళ్ల ప్రార్థనలను అల్లా అంగీకరించడు కాబట్టి ఈ దినం నమాజ్ కంటే ముందు అందరి బంధువులతో స్నేహితులతోఇరుగుపొరుగుతో కలిసిమెలిసి క్షమాపణ చేసుకొని తల్లిదండ్రులకు సంతోషాన్ని కలిగించడమే ఈ రంజాన్ పండుగ యొక్క స్ఫూర్తి అన్నారు దువా తర్వాత సోదరులంతా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు చివరిలో బనగానపల్లె పట్టణంల సీఐ ప్రవీణ్ కుమార్ సీఐ మంజునాథరెడ్డి ఎస్సై దుగ్గి రెడ్డి ఈద్గాకు వచ్చి శుభాకాంక్షలు తెలుపుకోవడం మైనది

## పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 21 :** ఈ పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదర సోదరీమణులందరూ ఆనందంగా జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాను...

మీచల్లా విఘ్నేశ్వర్ రెడ్డి..వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్

ChallaVighneswarReddy
ChallaRamaKrishnaReddy
challaprajabhavan
banaganapalli
koilakuntla
kolimigundla
nandyal

## దువ్వూరు లో...భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్




**దువ్వూరు, మార్చి 21 ( ప్రజా జ్యోతి )** రంజాన్ పర్వదిన వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. దువ్వూరు మండల కేంద్రంలోని హష్మీ, మస్జీద్ -ఎ - బిలాల్ మస్జీద్ లు మరియు జాతీయ రహదారి ఈద్గా వద్దకు ముస్లింలు అధిక సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హష్మీ మస్జీద్ హాఫిజ్ అబ్దుల్ కరీం,మస్జీద్ -ఎ - బిలాల్ హాఫీజ్ మహమ్మద్ త్వాహా, ఈద్గా మత గురువు పిరుజాద జాఫర్ రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు.ముస్లింలకు అల్లా భక్తులకు ప్రసాదించిన ఐదు అంశాలలో రోజా కూడా ప్రధానమైనదన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసిన వారు వివిధ కారణాల వల్ల దీక్షలో పాల్గొనని వారు స్వచ్ఛమైన మనసుతో రంజాన్ నెల ప్రాముఖ్యతను గుర్తించి నడిచిన వారు అల్లా కృపకు పాత్రులు అవుతారన్నారు. అలాగే ప్రవక్త మహమ్మద్ అడుగు జాడల్లో నడవాలి తెలిపారు.అనంతరం తమ బంధువుల సమాధులు వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మండలంలోని గుడిపాడు, కానగూడూరు, కృష్ణంపల్లె, యర్రబల్లె, నేలటూరు,చల్ల బసాయ పల్లె,చింతకుంట గ్రామాల ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజును,ఖుద్బాతో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరిని ఒకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.ఈద్గాల వద్ద దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు తమ సిబ్బంది తో కలిసి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కొడిమ వారి పెళ్లి వేడుకలో తెలుగు తమ్ముళ్ల సందడి

### నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్

### హాజరైన ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు



**ఎటపాక, మార్చి 21 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని బొజ్జిగుప్ప గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు ఊకె ముత్తయ్య, రమేష్‌ల బామ్మర్ది కొడిమ రమేష్ వివాహ వేడుక శనివారం అత్యంత వైభవంగా జరిగింది .దుమ్ముగూడెం మండలం సింగారం గ్రామంలో జరిగిన ఈ శుభకార్యానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి వేడుకకు మరింత శోభ తీసుకువచ్చారు. ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్, ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. కల్యాణ వేదికపై నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం ఆనందభరితంగా,సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తల కుటుంబాల్లో జరిగే శుభకార్యాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. వారిలో డాక్టర్ సత్యనారాయణ, గోసుల వీర్రాజు, అనుగోజు మురళి, అలవాల ముఖేష్, ఊకె ముత్తయ్య, సతీష్, ధర్మ తదితరులు ఉన్నారు. స్థానిక నేతలు, బంధుమిత్రుల రాకతో వివాహ వేడుక వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# ముస్లిం మైనార్టీ సోదర సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 21 :** బనగానపల్లె నియోజకవర్గంలోని ముస్లీం మైనార్టీ సోదర సోదరి మణులకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్న మీ జూవీ సుదాకర్ ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు పవాసాలు, ప్రార్థనలు, దానధర్మాలతో అత్యంత నిష్ఠగా ఈ మాసం లో ఉంటారు. ఆత్మపరిశీలన, నియమ నిష్టలు, సహనశీలతను పెంపొందించి, మానవత్వానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. రంజాన్ మాసంలో ఆచరించే ఉపవాసాలు కేవలం ఆహార నియమాలకు మాత్రమే పరిమితం కాకుండా, వారి ఆలోచనలు, ప్రవర్తనలను కూడా శుద్ధి చేసుకునేవిగ నిలుస్తాయి. పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వం, క్షమాభావం వంటి గొప్ప విలువలను ఈ పవిత్ర మాసం సమాజంలో విస్తరింపజేస్తుంది. అవసరమైన వారికి సహాయం చేయడం, పేదల పట్ల దాతృత్వ భావనను పెంపొందించడం రంజాన్ యొక్క ముఖ్య సందేశం. సమాజంలో ఐక్యత, శాంతి, సౌహార్ద వాతఓవరణం నెలకొల్పడంలో రంజాన్ మాసం కీలక పాత్ర పోషిస్తుంది. అన్నారు ఈద్ పర్వదినం ప్రతి ఇంటికి ఆనందం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ సుధాకర్

# చౌడేశ్వరి దేవి అమ్మవారికి బోనాలు



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 21 :** బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె (మం) నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో శనివారం బోనాలు సమర్పించిముక్కులు తీర్చుకున్న భక్తులు చుటు ప్రక్కల గ్రామాలనుండి ఎడ్ల బండ్ల తో వచ్చి అమ్మవారి ఆలయం చుట్టూ పన్నేరు బండ్లను తిప్పిన రైతులు

# ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి.



**ఆళ్లగడ్డ ప్రతినిది ప్రజా జ్యోజి మార్చి 21(జ.మదుసుధన్ రెడ్డి రిపోర్టర్ ) :** ఆళ్లగడ్డ : ఎస్ఎఫ్ ఐ ఆళ్లగడ్డ మండలం కమిటి ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్బంగా ఆళ్లగడ్డ ఈద్ గా దగ్గర ముస్లిం సోదరులకు మజ్జిగ పంపిణి చేశారు ఎస్ ఎఫ్ ఐ మండల కార్యదర్శి లతీఫ్ ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నెల రోజులుగా నుండి ఉపవాస దీక్షలు పాటిస్తూ ఎంతో నియమనిస్టలతో ఉపవాసం ఉండి దయ, పేదల పట్ల బాధ్యత గా సమానత్వం, సోదరాభావం నెల రోజులపాటు ఉపవాస దీక్షలులో ఉన్నా ముస్లిం సోదరులకు ఎస్ ఎఫ్ ఐ ఆళ్లగడ్డ మండల కమిటీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు లతీప్ బడుగు బలహీ సదువు కుంటున్న పిలలైతనేమి అనాదలకు అండగా ఉంటు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తు ప్రజల మన్ననలపొందుతున్నాడు లతీప్ ఇంక్క ఎన్నో ఉన్నత మైన పదవు లు వరించాలని రంజాన్ మాసం లో ఉపవాసంఉన్నముస్లీంములు ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు విగ్నేష్, మహేష్, అమీర్, గఫూర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామి రెడ్డి కి మరియు కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం మైనారిటీ నాయకులు.



**గుంతకల్లు మార్చి 21 (ప్రజా జ్యోతి):** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు,సమన్వయకర్త వై. వెంకటరామిరెడ్డి ని, యువ నేత సిబి. మంజునాథ్ రెడ్డి ని మరియు జిల్లా ఉపాధ్యక్షురా లు వై.నైరుతి రెడ్డి ని మాజీ ఎమ్మెల్యే నివాసం లో ముస్లిం మైనారిటీ సోదరులు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గుంతకల్లు నియోజకవర్గం ముస్లిం సోదర, సోదరిము లకు అందరికి హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలుపుతూ, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ నెల ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఈ నెలలో ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా సహనం,నియమ నిష్ఠ లు, దాతృత్వం వంటి గొప్ప విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజంలో సౌహార్దం, సోదరభావం, పరస్పర గౌరవం పెరగడానికి రంజాన్ పండుగ ఒక ముఖ్య మైన సందర్భంగా నిలుస్తుం దని తెలిపారు. అలాగే పేద ప్రజలకు సహాయం చేయడం, దానం చేయడం వంటి మంచి సంప్రదాయాలను ప్రతి ఒక్క రూ అనుసరించాలని సూచిం చారు. అనంతరం ముస్లిం మైనారిటీ సోదరులను ఆప్యా యంగా ఆలింగనం చేసుకుం టూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు ముస్లిం మైనారిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేసిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు మార్చి 21 (ప్రజా జ్యోతి):** హంద్రీనీరువ కాలువలో నీటి ప్రవాహం నిలిచిపోవడంతో పాత కొత్త చెరువు గ్రా మంలో పంట పొలాలు నీరు లేకపోతే ఎండిపోతే రైతులు తీవ్రంగా నష్టపో తారని రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా శనివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి రైతులను దృష్టిలో ఉంచుకుని చెరువు ద్వారా పంట పొలాలకు మీరు అందించాలని చెరువు ద్వారా నీటిని విడుదల చేశారు. చెరువు ద్వారా నీటిని విడుదల చేయడంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి, వారి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామికి పాత కొత్త చెరువు గ్రామ ప్రజలు,రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి గ్రామ నాయకులు, కార్యకర్తలు రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

# ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శనకు భారీ స్పందన

### వేలాది మంది సమక్షంలో ప్రారంభమైన ఎద్దుల ప్రదర్శన

### ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి -




**మార్చి 21 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం :** మైలవరం మండలం వద్దిరాల గ్రామంలో జరుగుతున్న శ్రీ సుంకులాంబ అమ్మవారి తిరునాళ్లు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. తిరునాళ్లలో భాగంగా నిర్వహించిన అఖిల భారత ఒంగోలు జాతి ఎద్దుల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి రైతులు తమ ఒంగోలు జాతి ఎద్దులను తీసుకువచ్చి ప్రదర్శనలో పాల్గొన్నారు. శక్తివంతమైన ఒంగోలు జాతి ఎద్దులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎద్దుల ఆకృతి, బలం, ఆరోగ్యం వంటి లక్షణాలను ఆధారంగా చేసుకొని ప్రదర్శనలు నిర్వహించగా అక్కడికి వచ్చిన ప్రజలు ఆసక్తిగా వీక్షించారు. రైతులు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొని తమ ఎద్దుల ప్రత్యేకతలను వివరించారు. సుంకులాంబ తిరునాళ్ల సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వేలాది మంది భక్తులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తిరునాళ్లకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు భోజన సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతు నాయకులు, యువకులు మరియు పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తిరునాళ్లలో భాగంగా వచ్చే రోజుల్లో మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పవిత్ర రంజాన్ నెల సందర్భంగాముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు



**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 21 :** బనగానపల్లె నియోజకవర్గంలోని ముస్లీం సోదరి సోదరి మణులకు రంజాన్ పండుగ సందర్బంగా శుబాకాంక్షలు తెలిపి సిపిఐ శివయ్య

**ఈ పవిత్ర మాసం మనకు నేర్పేది:** నియమంఓయపేదల పట్ల బాధ్యతఇస్లాం బోధించే సమానత్వం, సోదరభావం, దానధర్మం
వామపక్ష రాజకీయాల అసలు మూలాలు. ఈ రంజాన్ సందర్భంగా ఆకలి లేని సమాజం
అన్యాయం లేని పాలనసమాన హక్కులు అందరికీ
అనే లక్ష్యాలతో ముందుకు సాగుదాం.
**మతం కాదు --- మనిషే ముఖ్యం!**
ప్రజల ఐక్యతే మా శక్తి!లిపవిత్ర రంజాన్ నెల సందర్భంగా
ముస్లిం సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు
**పేదల పట్ల బాధ్యత**
ఇస్లాం బోధించే సమానత్వం, సోదరభావం, దానధర్మం
వామపక్ష రాజకీయాల అసలు మూలాలు. ఈ రంజాన్ సందర్భంగా
ఆకలి లేని సమాజం
అన్యాయం లేని పాలన
సమాన హక్కులు అందరికీ
అనే లక్ష్యాలతో ముందుకు సాగుదాం.
**మతం కాదు --- మనిషే ముఖ్యం!**
**ప్రజల ఐక్యతే మా శక్తి!**
రంజాన్ మీ అందరికీ శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకు రావాలి
రంజాన్ మీ అందరికీ శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకు రావాలి

# రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ తరపున ఆర్థిక లక్ష సహాయం



**వేలేరుపాడు :21 మార్చి వేలేరుపాడు :ప్రజాజ్యోతి రిపోర్టర్ ( శివరామ్ ):** వేలేరుపాడు, మండలంలోని కోయ మాధారం గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు ఇటీవల తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా కొణిజర్ల వద్ద రోడ్డు ప్రమాదానికి గురై ఒకరు ప్రాణాలు కోల్పోయి మరికొంత మంది యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రమాద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఏపీ ఉపాధ్యాయ సంఘం ఏ టి ఏ పిలుపులో భాగంగా దాతలు శనివారం తగిన సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాద భాదితుడు కారం రాంబాబు కు 30 వేలు,కుంజా మంగరాజుకు 20 వేలు,కుంజా చరణ్ కు 20 వేలు,కట్టం కార్తీక్ కు 20 వేలు,ప్రమాదంలో మృతి చెందిన యం సిద్దు కుటుంబానికి 10 వేల నగదు సహాయం ను ఉపాధ్యాయ సంఘాల నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షులు జలగం రాంబాబు,సంయుక్త కార్యదర్శి సోడెం రాజు,కోశాధికారి చిర్రి దేవరాజు,రాష్ట్ర కార్యదర్శి సీతారాముడు,సరియం నాగేశ్వర రావు,5 మండలాల ఏ టి ఏ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులకు దారపనేని వస్త్రధారణ వితరణ



**కనిగిరి మార్చి 21 ప్రజాజ్యోతి :** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ని ప్రధాన అర్చకులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పట్టు బట్టలను బహుకరించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ దేవస్థానానికి వచ్చిన భక్తులకు భగవంతునికి అభిషేకం, పూజలు, గోత్రనామాలతో , వేదమంత్రాలతో భక్తులను దైవ సంకల్పం ద్వారా పాప విమోచనం గావించి పుణ్యఫలాలను భక్తులకు అందిస్తున్న వేద పండితులు, ప్రధాన అర్చకులను ఆదుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని పేర్కొన్నారు. దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ దారపనేని చంద్రశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, మిరియం సుబ్బరాయుడు, పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి రమణయ్య, గద్దె శేషు తదితరులు పాల్గొన్నారు.

# బుడ్డాయి పల్లెలో నేడు గంగమ్మ జాతర

**చెన్నూరు ప్రజా జ్యోతి మార్చి 21 :** మండలంలోని బుడ్డాయిపల్లి గ్రామంలో ఈనెల 22వ తేదీ ఆదివారం శ్రీ శ్రీ గంగమ్మ జాతర అత్యంత వైభవంగా జరుగుతుందని సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉగాదికి తర్వాత వచ్చే ఆదివారం జరుపుకునే జాతర జరుగుతుందని గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతర విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.మండలంలోని ప్రజలు ,చుట్టుపక్కల గ్రామ ప్రజలకు జాతరలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# మతాలకన్నామానవత్వమే మిన్న




**ఆళ్లగడ్డ ప్రతినిదీ ప్రజా జ్యోతి మార్చి 21( జ.మదుసుదన్ రెడ్డి ):**మతాల కన్నా మానవత్వమే మిన్నచాటిచెపుతుఆళ్లగడ్డ జనసేన పార్టీ కార్యాలయం శనివారం రోజున మత సామరస్యానికి వేదికైంది. నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ వేడుకలు.ఈ సమావేశంలో ముస్లిం సోదరులతో కలిసి హిందూ, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాల ప్రకారం, కులమతాల మధ్య గోడలు తొలగించి అందరూ ఒకటే అన్న భావనను ఈ వేడుకలు నిరూపించాయని. కుల మతాలకు అతీతంగా ఏ పండగ వచ్చినా అది అందరి పండుగ కావాలని, అందరూ కలిసి మెలిసి ఉండాలని రాజకీయాలు ఎన్నికల వరకే. కానీ అనుబంధాలు ఎప్పటికీ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు డాల్ రత్నమయ్య, కమాల్ భాష, తిమ్మరాజు, సాధక్, సజ్జల నాగేంద్ర, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు


# దేవస్థానం అభివృద్ధికి రూ 4 లక్షల 116 విరాళం.



**రుద్రవరం మార్చి 21 ప్రజా జ్యోతి న్యూస్** :దేవస్థానం అభివృద్ధికి దాతలు రూ 4 లక్షల 116 రూపాయలు విరాళము అందజేశారు. శనివారం
రుద్రవరం మండలం కొండ మాయ పల్లె పంచాయతీ వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం కళ్యాణ మండప నిర్మాణంలో ఒక రూముకు గాను కర్నూలు గ్రామ వాస్తవ్యులు సింగతల మోహన్ రెడ్డి శారదమ్మ దంపతులు 4, 116 అక్షరాల నాలుగు లక్షల నూట పద ఆరు రూపాయలు వాగ్దానం చేసి అడ్వాన్సుగా 100000 అక్షరాల ఒక లక్ష రూపాయలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ సింగతల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, కోశాధికారి కానాల ఈడిగ నరసింహులు తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎంజీఆర్.

**తేది. 21/03/2026.ప్రజాజ్యోతి న్యూస్ :** పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో 7,18,636/- రూపాయిలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్.పాతపట్నం నియోజకవర్గం గంగువాడ గ్రామనికి చెందిన కొండాల గోపాలరావు కి 55,465/- వేలు రూపాయిలుపాతపట్నం మండలం ఏ. ఎస్.కవిటి గ్రామానికి చెందిన కోట మిన్న మదన్ గారికి 40,022/- రూపాయిలు.మెలియపుట్టి మండల కేంద్రానికి చెందిన చుక్క క్రిష్ణరెడ్డి గారికి 3,21,700/- వేలు రూపాయిలు. హిరమండలం మండలం కల్లట గ్రామానికి చెందిన బలగ తిరుపతిరావు గారికి 96,254/-రూపాయిలు.
హిరమండలం మండలం కల్లట గ్రామానికి చెందిన కొత్తారి ఆదినారాయణ గారికి 42,362/- రూపాయిలు.
ఎల్ ఎన్ పేట మండలం కరకవలస గ్రామానికి చెందిన పిల్ల రామారావు గారికి 99,247/- రూపాయిలు.
కొత్తూరు మండలం కుట్టిభద్ర గ్రామానికి చెందిన జాయ వంశీ గారికి 37,302/- వేలు రూపాయలు.
కొత్తూరు మండలం మాకువరం గ్రామానికి చెందిన పొత్తరకొండ మృత్యుంజయం కి 26,284/-రూపాయిలు.
ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం అందించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు ధన్యవాదములు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు.
పాతపట్నం నియోజకవర్గం ఐదు మండలాలకు చెందిన పలువురు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయుకుల ద్వారా స్థానిక శాసనసభ్యులు గౌరవ మామిడి గోవిందరావు గారి దృష్టికి తీసుకురాగా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ కుటుంబాలకు




7,18,636/- లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా






నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు

# వైభవంగా రంజాన్

నేడు రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ టౌన్ లోని కడప రోడ్డు వైపు లింగం దిన వైపు ఉన్న ఈద్గాలో ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, మతపెద్ద, పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ ఆధ్వర్యంలో పాత మసీదు నుండి ఎనిమిది గంటల 30 నిమిషాలకు అల్లాహ్ అక్బర్ అల్లాహు అక్బర్ అంటూ సామూహికంగా కాలినడకన ఈద్గాకు వెళ్లారు ఈద్గాలో దాదాపు 4000 మంది ముస్లిం సోదరులు సామూహికంగా తొమ్మిది గంటల పది నిమిషాలకు నమాజ్ చేయడం జరిగింది తర్వాత కొత్త మసీదు ఇమామ్ నయుముల్లా ఖుద్బా చదివారు అనంతరం మత పెద్ద, పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ సామూహికంగా ప్రపంచ శాంతి కోసం, సర్వ మానవాళి శ్రేయస్సు కోసం, సమాజ హితం కోసం, దేశం కోసం అల్లాతో దువా చేశారు ఈ సందర్భంగా వారు పండగ సందేశాన్నిస్తూ సర్వజనులు



సంస్కారవంతమైన మార్గంలో ఆధ్యాత్మిక మార్గంలో సేవా మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు, తరావి నమాజ్, దానధర్మాలు, ఖురాన్ చదవడం మొదలగు చేసుకున్నటువంటి పుణ్యాలకు ప్రతిఫలం అల్లా ఇచ్చే రోజు రంజాన్ పండగ దినం అన్నారు అయితే బంధుత్వాలను తెగదింపులు చేసుకున్న అమ్మ నాన్నను దూరం చేసుకున్న వాళ్లు కుళ్ళు కుతంత్రాలు పెట్టుకున్న వాళ్ల ప్రార్థనలను అల్లా అంగీకరించదు కాబట్టి ఈ దినం నమాజ్ కంటే ముందు అందరి బంధువులతో స్నేహితులతో ఇరుగుపొరుగుతో కలిసిమెలిసి క్షమాపణ చేసుకొని తల్లిదండ్రులకు సంతోషాన్ని కలిగించడమే ఈ రంజాన్ పండుగ యొక్క స్ఫూర్తి అన్నారు దువా తర్వాత సోదరులంతా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు చివరిలో ఆళ్లగడ్డ పట్టణం సీఐ గారు ఎం యుగంధర్ గారు ఎస్సై గారు బి సి పకీరప్ప గారు ఈద్గాకు వచ్చి శుభాకాంక్షలు తెలిపిన సమయంలో వారికి శాలువల తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది

# ఘనంగా రంజాన్ పండగ వేడుకలు

**ఆళ్లగడ్డ ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 21 (జ.మదుసుదన్ రెడ్డి రిపోర్టర్ ):**రంజాన్ పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఆళ్లగడ్డ టౌన్ లోని కడప రోడ్డు వైపు లింగం దిన వైపు ఉన్న ఈద్గాలో ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, మతపెద్ద, పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ ఆధ్వర్యంలో పాత మసీదు నుండి ఎనిమిది గంటల 30 నిమిషాలకు అల్లాహ్ అక్బర్ అల్లాహు అక్బర్ అంటూ సామూహికంగా కాలినడకన ఈద్గాకు వెళ్లారు ఈద్గాలో దాదాపు 4000 మంది ముస్లిం సోదరులు సామూహికంగా తొమ్మిది గంటల పది నిమిషాలకు నమాజ్ చేయడం జరిగింది తర్వాత కొత్త మసీదు ఇమామ్ నయుముల్లా ఖుద్బా చదివారు అనంతరం మత పెద్ద, పాత మసీదు ఇమామ్ మహమ్మద్ జాఫర్ సాదిక్ సామూహికంగా ప్రపంచ శాంతి కోసం, సర్వ మానవాళి శ్రేయస్సు కోసం, సమాజ హితం కోసం, దేశం కోసం అల్లాతో దువా చేశారు ఈ సందర్భంగా వారు పండగ సందేశాన్నిస్తూ సర్వజనులు



సంస్కారవంతమైన మార్గంలో ఆధ్యాత్మిక మార్గంలో సేవా మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు, తరావి నమాజ్, దానధర్మాలు, ఖురాన్ చదవడం మొదలగు చేసుకున్నటువంటి పుణ్యాలకు ప్రతిఫలం అల్లా ఇచ్చే రోజు రంజాన్ పండగ దినం అన్నారు అయితే బంధుత్వాలను తెగదింపులు చేసుకున్న అమ్మ నాన్నను దూరం చేసుకున్న వాళ్లు కుళ్ళు కుతంత్రాలు పెట్టుకున్న వాళ్ల ప్రార్థనలను అల్లా అంగీకరించదు కాబట్టి ఈ దినం నమాజ్ కంటే ముందు అందరి బంధువులతో స్నేహితులతో ఇరుగుపొరుగుతో కలిసిమెలిసి క్షమాపణ చేసుకొని తల్లిదండ్రులకు సంతోషాన్ని కలిగించడమే ఈ రంజాన్ పండుగ యొక్క స్ఫూర్తి అన్నారు దువా తర్వాత సోదరులంతా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు చివరిలో ఆళ్లగడ్డ పట్టణం సీఐ గారు ఎం యుగంధర్ గారు ఎస్సై గారు బి సి పకీరప్ప గారు ఈద్గాకు వచ్చి శుభాకాంక్షలు తెలిపిన సమయంలో వారికి శాలువల తో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మలూరు నారాయణ స్వామి



**గుంతకల్లు మార్చి 21 (ప్రజా జ్యోతి)**: రంజాన్ మాసం క్రమశిక్షణకు దైవచింతనకు మరియు మత సామరస్యా నికి ప్రతీక అని గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. రంజాన్ పవిత్ర దినాన్ని పు రస్కరించుకుని శనివారం పట్టణంలోని ము స్తా నయ్య దర్గా ను ఎమ్మెల్యే, గుమ్మనూరు జయ రాం మరియు ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి , దేవరగట్టు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాస్ దర్శించు కొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి నియోజ కవర్గ ముస్లిం సోదరులకు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ నెల ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఈ నెలలో ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా సహనం, నియమ నిష్ఠలు, దాతృత్వం వంటి గొప్ప విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజంలో సౌహార్దం, సోదరభావం, పరస్పర గౌరవం పెరగడానికి రంజాన్ పండుగ ఒక ముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందని తెలిపారు. అలాగే పేద ప్రజలకు సహాయం చేయడం, దానం చేయడం వంటి మంచి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. అనంతరం ముస్లిం మైనారిటీ సోదరులను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కుటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం తాడివలస గ్రామ పంచాయతీ సర్పంచ్ తమ్మినైన మణెమ్మ సౌజన్యంతో గ్రామంలో ఉన్న రామమందిరం వద్ద శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం ,జిల్లా అందత్వ నివారణా సంస్థ శ్రీకాకుళం వారి పరస్పర సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తాడివలస పి.హెచ్.సి డాక్టర్ కె నవీన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు ,తదనంతర పరీక్షలు నిర్వహించారు. గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు శిబిరంలో పాల్గొని ఉచితంగా విద్య పరీక్షలు చేయించుకున్నారు. 102 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 23 మందికి ఆపరేషన్ కొరకు రిఫర్ చేశారు. అవసరమైన వారికి కంటి డ్రాప్స్ మందులు అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేసి , కళ్ళజోడు అవసరమైన 30 మందికి వారం రోజుల్లోగా అందజేస్తామని తెలిపారు.. కంటి ఆపరేషన్ చేయించుకునేవారికి బస్ సౌకర్యం కల్పించి విజయనగరం తీసుకువెళ్ళి ఆపరేషన్ చేయించి తిరిగి మరల గ్రామంలోనికి తీసుకువచ్చే సౌకర్యం కల్పించటం జరుగుతుందని సర్పంచ్ ప్రతినిధి తమ్మినైన వెంకట జగన్నాథరావుతెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామ మరియు పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆత్మాలిక్ అధికారి బి రామచంద్ర రావు , వెంకటేశ్వర పుష్పగుతూ కంటి ఆసుపత్రి సిబంది బి కల్పన , లక్ష్మణ రావు , సత్యన్నారాయణ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల లో ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్య

**రుద్రవరం మార్చి 21 ప్రజా జ్యోతి న్యూస్:** ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వర రావురుద్రవరంప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన, కార్పొరేట్ స్థాయి విద్యను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు.




2026--27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయబడింది. అర్హత గల మరియు ఆసక్తి ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన, ఆధునిక సౌకర్యాలు, డిజిటల్ క్లాసులు, ల్యాబ్ సదుపాయాలు మరియు పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా ఏప్రిల్ 30 వరకు సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ, అర్హత ప్రమాణాలు మరియు ఇతర వివరాల కోసం సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవలసిందిగా సూచించారు.

అందువల్ల, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా, ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తువ్వపల్లి లో ఉన్న ఆదర్శ పాఠశాల త్వరగా అప్లై చేసుని ప్రవేశ పరీక్ష రాసి అడ్మిషన్ పొందాలి అని అన్నారు.ఇంటర్ కూడా మొదటి సంవత్సరం నికి ఆన్లైన్ ప్ర కియ ప్రారంభం అయింది అని అన్నారు.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు జరుపుకున్న ధోర్నిపాటి ఇజాజ్ & యూత్.

**శిరివెళ్ళ మార్చి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** నెల రోజుల పాటు పవిత్ర హృదయంతో నియమ నిష్టలతో పాటించిన ఉపవాస దీక్షలు విరమించిన యువత పెద్ద ఎత్తున అళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి నివాసం లో దొర్నిపాటి ఇజాజ్ ఆధ్వర్యంలో ఈద్–ఉల్–ఫితర్ వేడుకలలో భాగంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి ఐక్యతకు శాంతి సౌఖ్యానికి మరియు సోదరభావానికి ప్రతీక అని అన్నారు.ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, ఐకమత్యంతో సుఖసంతోషాలతో, శాంతి సౌక్యంతో వర్ధిల్లాలని అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గంగుల నాని నివాసానికి చేరుకున్న డి ఇజాజ్ ఆధ్వర్యంలో ముస్లిం యువతను ఆలింగనం చేసుకొని, పరస్పరం "ఈద్ ముబారక్" తెలుపుతూ హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బసాపురం అల్తామస్, షబ్బీర్, దొర్నిపాటి జియావు, సమీర్ యున్నైస్ తదితర యువకులు మరియు భారీ సంఖ్యలో పాల్గొన్నారు



# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఎంపీ పుట్టా మహేష్ పై కుట్ర!

**ఎంపీ పుట్టా మహేష్‌పై కుట్రలను ఖండించిన బీసీ సంఘాల నేతలు**

**సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు చేరవేస్తున్న నాయకుడిని దెబ్బతీయాలని చూస్తే ఊరుకోం.**

**బడుగు బలహీన వర్గాలన్నీ ఎంపీ మహేష్ కుమార్ యాదవ్‌కు అండగా ఉంటాయి."**

**--- నాలి శ్రీనివాస్ యాదవ్, బీసీ సంఘం నాయకుడు.**

**( జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి ) :** ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని బడుగు బలహీన వర్గాల నాయకులు మండిపడ్డారు. శనివారం పి.అంకంపాలెంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యాదవ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు (ఎంపీటీసీ) నాలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ పాలగాని నాగరాజు మాట్లాడారు.

**రాజకీయ కుట్రలతోనే డ్రగ్స్ కేసు :** మచ్చలేని నాయకుడిగా పేరున్న ఎంపీ పుట్టా మహేష్‌పై రాజకీయ దురుద్దేశంతోనే డ్రగ్స్ కేసు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు.

**వైద్య పరీక్షలపై అనుమానాలు:** మొదట చేసిన పరీక్షల్లో ఫలితం 'నెగిటివ్' అని వచ్చిందని చెప్పిన అధికారులు, మళ్ళీ 'పాజిటివ్' అని ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తోందని వారు పేర్కొన్నారు.

**రక్త నమూనాల సేకరణ:** అసలు ఎంపీ నుంచి రక్త నమూనాలే సేకరించకుండా పాజిటివ్ అని ఎలా చెబుతారని వారు ప్రశ్నించారు. పుట్టా కుటుంబం మొదటి నుంచి టీడీపీ పట్ల, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తోందని గుర్తు చేశారు.

**నియోజకవర్గ అభివృద్ధిపై ఎంపీ మార్కు :** ఎంపీగా మహేష్ కుమార్ యాదవ్ నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.

**రవాణా రంగం:** జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే అభివృద్ధి కోసం నిరంతర కృషి.

**కొవ్వూరు–భద్రాచలం రైల్వే లైన్:** ఏళ్ల నాటి కల అయిన ఈ రైల్వే లైన్ సాధన కోసం ఎంపీ పట్టుదలతో పనిచేస్తున్నారు.

**పరిశ్రమలు & ఉపాధి:** ఏజెన్సీ ప్రాంతంలో ఆయుధ కర్మాగార నిర్మాణం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం. "సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు చేరవేస్తున్న నాయకుడిని దెబ్బతీయాలని చూస్తే ఊరుకోం. బడుగు బలహీన వర్గాలన్నీ ఎంపీ మహేష్ కుమార్ యాదవ్ కు అండగా ఉంటాయి."



**--- నాలి శ్రీనివాస్ యాదవ్, బీసీ సంఘం నాయకుడు.:** ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నియోజకవర్గ కార్యదర్శి పేరుబోయిన దాము, కమిటీ సభ్యులు కూరాకుల రవీంద్ర, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోట బాలు, మేకల శ్రీను, దగ్గు మల్లి ఆంజనేయులు, అన్నవరపు దుర్గారావు, టిడిపి నేతలు ఈడ దుర్గారావు, ఈడా ఎంకన్నబాబు, కోటా శ్రీను, మామిళ్ళ వెంకట్రావు, తోట పుల్లారావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ ప్రార్థనలు ప్రశాంతంగా ముగింపు

**బాపట్ల మార్చి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రంజాన్ పర్వదినం సందర్భంగా బాపట్ల జిల్లాలో ముస్లిం సోదరుల ప్రార్థనలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంది.బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఆదేశాల మేరకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించిన ప్రాంతాల్లో విస్తృతమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రార్థనా స్థలాల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.ప్రార్థనలు జరుగుతున్న ప్రాంతాలను డ్రోన్‌ల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పరిస్థితులను సమీక్షించారు. దీంతో జిల్లా మొత్తం ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు ముగిశాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రంజాన్ నెల ముగిసిన అనంతరం ముస్లిం సోదరులు పవిత్ర స్నానాల కోసం సముద్ర తీర ప్రాంతాలకు భారీగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో సూర్యలంక, చీరాల వాడరేవు, రామాపురం బీచ్ ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకులతో పాటు భక్తుల రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు తగిన ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, సముద్ర తీర ప్రాంతాల్లో డ్రోన్‌లతో నిఘా కొనసాగిస్తూ, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా యాత్రికులకు సూచనలు ఇవ్వాలని, ప్రజలకు అర్థమయ్యే విధంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని స్థాయిల్లో అప్రమత్తంగా పనిచేయాలని పోలీస్ అధికారులకు ఎస్పీ స్పష్టం చేశారు.



# రేపల్లెలో 23న పీజీఆర్ఎస్ కార్యక్రమం

**బాపట్ల మార్చి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**



జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రా+=జా) కార్యక్రమాన్ని ఈ నెల 23న రేపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్ తెలిపారు. శ్రీ పతిపాటి సీతారామ యోగిని,శ్రీమతి పాలాటి రాజ్యలక్ష్మి స్మారక కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుంది. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం, అనంతరం ప్రజల అర్జీలు స్వీకరిస్తారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారు. అందువల్ల 23 సోమవారం జిల్లా కలెక్టరేట్‌కు అర్జీలు తీసుకురావద్దని సూచించారు.అర్జీల స్థితి తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చని, అలాగే, మీకోసం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్, వెబ్‌సైట్‌లో కూడా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ వేడుకలు

**ప్రజా జ్యోతి, చెన్నూరు, మార్చి 21 :** శనివారం జరిగిన రంజాన్ వేడుకలు మతసామ్రాష్యానికి ప్రతీక అని మైనార్టీ నాయకుడు అన్వర్ భాష, మహమ్మద్ రబ్ అన్నారు చెన్నూరు లోని మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు మండలంలో ముస్లిం ని పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేద ముస్లిం‌లకు వస్త్రములు, ఆహార పదార్థాలు దానమిచ్చారు. హిందువులు ముస్లింల కు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా మండలం కొండపేట, నజీర్ బేగ్ పల్లి ప్రత్యేక భర్తను ముస్లింలు నిర్వహించారు

# లచ్చమ్మ పేరంటాలను దర్శించుకున్న యువనేత తమ్మినేని నాగ్

**– ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన ఆలయ కమిటీ**



**బూర్జ , ప్రజాజ్యోతి న్యూస్ :** బూర్జ పంచాయతీలో వెలిసి ఉన్న లచ్చమ్మ పేరంటాలు వార్షికోత్సవంలో భాగంగా శనివారం వైఎస్ఆర్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తమ్మినేని చిరంజీవి నాగ్ కు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లచ్చమ్మ తల్లి పేరంటాలు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి అని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి కన్నేన నాగేశ్వరరావు జడ్పిటిసి బెజ్జపురం రామారావు స్థానిక సర్పంచ్ రాజారావు స్థానిక నాయకులు తొత్తడి సురేష్ సర్పంచులు బొడ్డేపల్లి వెంకట సత్యం గోపాల్ రావు కరణం అనిల్ తమ్మినేని లక్ష్మణరావు తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఏటూరి రామచంద్రారెడ్డి




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ మార్చి 21 :** రంజాన్ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు ఏటూరి రామచంద్రారెడ్డి ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చింతకొమ్మదిన్నె మండలంలోని పెద్దముసలరెడ్డి పల్లిలో ఉన్న తన నివాసంలో ముస్లిం సోదరులను ఆహ్వానించి, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పవిత్రమైన రంజాన్ నెల ప్రతి ఒక్కరి జీవితాల్లో శాంతి, సౌభ్రాతృత్వం, ఆనందం నింపాలని ఆకాంక్షించారు.సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని కోరుతూ, ముస్లిం సోదరులందరికీ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ద్విచక్ర వాహనదారులతో హెల్మెట్ లను కొనుగోలు చేయించిన ఎస్సై టి రామకృష్ణ



**తాళ్లపూడి, మార్చి 21, ప్రజాజ్యోతి న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదం నుండి హెల్మెట్ ప్రాణాలు కాపాడుతుందని తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ అన్నారు.ఇకపై ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని అన్నారు. తాళ్లపూడి బస్టాండ్ సమీపంలో పలువురు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల ప్రాధాన్యత మరియు ఆవశ్యకతను వివరించి వాహనదారులను హెల్మెట్ కొనుగోలు చేసేలా చేశారు. ప్రతినిత్యం ట్రాఫిక్ ఆంక్షలపై చర్యలు తీసుకునే భాగంగా డ్రైవ్ లు చేపట్టడం హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం డ్రైవింగ్ చేస్తే జరిమానా తప్పదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ తనిఖీలలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు.




**రుద్రవరం మార్చి 21 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని పలు గ్రామాలలో శనివారం భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. రుద్రవరంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు పవిత్ర ప్రార్థన లు నిర్వహించారు. పండుగ సందర్భంగా ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్ వేడుకలు



**ప్రజా జ్యోతి, చెన్నూరు, మార్చి 21 :** శనివారం జరిగిన రంజాన్ వేడుకలు మతసామ్రామాష్యానికి ప్రతీక అని మైనార్టీ నాయకుడు అన్వర్ భాష, మహమ్మద్ రబ్ అన్నారు చెన్నూరు లోని మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలు మండలంలో ముస్లిం ని పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేద ముస్లింలకు వస్త్రములు, ఆహార పదార్థాలు దానమిచ్చారు. హిందువులు ముస్లింల కు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా మండలం కొండపేట, నజీర్ బేగ్ పల్లి ప్రత్యేక భర్తను ముస్లింలు నిర్వహించారు

# నాయకులను సమన్వయ పరిచేదిశగా ఎమ్మెల్యే ముప్పిడి

### .సఖ్యత లేని కారణంగా తాత్కాలికంగా ఇసుక ర్యాంపులకు మూత




**తాళ్లపూడి, మార్చి 21, ప్రజాజ్యోతి న్యూస్ :** ఇటీవల తాళ్లపూడి మండలంలో ఉన్న ఇసుక ర్యాంపుల వ్యవహారంలో నెలకొన్న పరిస్థితిపై నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు స్పందించారు. పార్టీలో పలువురు నాయకులు మధ్య సఖ్యత లేని కారణంగా ఒకరిపై ఒకరు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడం జరిగిందే తప్ప తాళ్లపూడి పరిధిలో ఉన్న ర్యాంపులలో ఇసుక తవ్వకాలలో ఎటువంటి డ్రెడ్జింగ్ గాని, అక్రమ రవాణా గాని జరగడం లేదని అన్నారు. ప్రభుత్వ అధికారుల సైతం అక్రమ ఇసుక తవ్వకాలను గుర్తించలేదని అన్నారు. నాయకుల మధ్య సంధి కుదిరే వరకు ఇసుక ర్యాంపులకు తాత్కాలికంగామూసివేసినట్లు తెలిపారు. తాళ్లపూడి మండలంలోని ఉన్న నాయకులు సఖ్యతగా అందరూ కలిసి ఏకతాటిపై రావాలని ఆయన ఆకాంక్షించారు

# రంజాన్ పండుగ ప్రశాంతంగా ముగింపు

### -- జిల్లా ఎస్పీ





**విజయనగరం మార్చి 21 ప్రజా జ్యోతి ప్రతినిధి :** విజయనగరం జిల్లాలో రంజాన్ పండుగ మత సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, డ్రోన్‌ల ద్వారా భద్రతను పర్యవేక్షించినట్లు చెప్పారు.హిందూ--ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సోదర భావాన్ని చాటుకున్నారని, ఎటువంటి ఘర్షణలు లేకుండా పండుగ శాంతియుతంగా ముగియడం ఆనందకరమన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇఫ్తార్ విందులు స్నేహభావానికి ప్రతీకగా నిలిచాయని తెలిపారు.ప్రార్థనల సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలు పోలీసులకు సహకరించడం వల్లే పండుగ విజయవంతంగా నిర్వహించగలిగామని ఎస్పీ పేర్కొన్నారు.డిఎస్పీలు ఆర్.గోవిందరావు, ఎస్.రాఘవులు పర్యవేక్షణలో పోలీసులు భద్రత విధులు సమర్థంగా నిర్వహించారు.

# పెద్దాయనకు ఘన నివాళులు అర్పించిన కంబదూరు మండల ముస్లిం మైనార్టీ నాయకులు..



**కంబదూరు మార్చి 21 (ప్రజా జ్యోతి) న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం లో పెద్దా యనగా పిలవబడుతున్న మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నాం హనుమంతరాయ చౌదరి, గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉన్నాం హను మంతరాయ చౌదరి, శనివారం తెల్లవారుజాము న తుది శ్వాస విడిచారన్న విషయం తెలుసుకున్న కంబదూరు మండల టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కలిసి హనుమంతరాయ చౌదరి, స్వగ్రామం ఎర్రంపల్లిలో వారి నివాసంలో ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ షఫీ, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రఫీ, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, గుండ్లపల్లి చాందు, సి డి సి దాదు, ఉర్దూ స్కూల్ చైర్మన్ ఆజాద్, వైస్ చైర్మన్ షహుల్, డిష్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

### దేశ పురోభివృద్ధికి ప్రజలందరూ నడుం బిగించాలి
### సమాజంలో ప్రతిఒక్కరు సోదరభావాన్ని పెంపొందించాలి
### మహిళలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి
### పేదల ఆకలి తీర్చడమే నిజమైన రంజాన్ పండుగ ముఖ్య ఉపదేశం





**హోళగుంద, మార్చ్ 21, ప్రజా జ్యోతి న్యూస్** – మండల కేంద్రమైన హోళగుంద లో శనివారం రంజాన్ పండుగ (ఈద్–ఉల్–ఫితర్) ముస్లిం సోదర, సోదరీమణులు,పిల్లలు ఘనంగా జరుపుకున్నారు.స్థానిక ఆహలే హదీస్ జామియా మసీదు (పెద్ద మసీదు) నుండి ఆలే హదీస్ జమాత్, ముస్లిం సోదరులు, చిన్నారులు, మహిళలు పురవీధుల్లో "అల్లాహు అక్బర్" ప్రార్థిస్తూ స్థానిక ఈద్గాకు చేరుకొని ప్రత్యేక నమాజును ఆచరించారు. అదేవిధంగా అహలే సున్నతుల్ జమాత్, నూరాని మసీదు,మదీనా మసీదు వారు ఆయా మసీదుల నుండి అల్లాను ప్రార్థిస్తూ కొండపై ఉన్న ఈద్గాలకు వెళ్లి రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక నమాజ్ చేశారు. ముస్లిం సోదర, సోదరీమణులు, చిన్నారులు కొత్త దుస్తులు ధరించి,సువాసనమైన సుగంధ అత్తర్లను వేసుకొని నమాజులో పాల్గొన్నారు. అహలె హదీస్ ఈద్గాలో జరిగిన ప్రార్థనలో మౌల్వి హబీబుల్లా జామయి ముస్లిం సోదరులు ఉద్దేశించి ఉపన్యాసిస్తూ యువతి,యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అల్లాహ్ తెలిపిన రుజుమార్గం దైవ ప్రవక్త చెప్పిన ధర్మ సూక్తాలను పాటించి సమ సమాజం, నవ సమాజం, ఆరోగ్యకరమైన సమాజం నిర్మించడానికి సహకరించాలని కోరారు. సోదరులు, సోదరీమణులు కేవలం నాలుగు గోడలకే పరిమితం కాకుండా ఇస్లాం బోధించిన తత్వ సిద్ధాంతాన్ని నమ్మి ఇస్లాం ప్రకారంగా విద్యలో అభివృద్ధి చెంది న్యాయవాదిగా, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఇస్లాం మత బోధకులుగా రాణించాలని విజ్ఞప్తి చేశారు. యువతి యువకులపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అలాంటి తల్లిదండ్రులను వదిలి యువతీ యువకులు పెడ దారిన పడడం వల్ల తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉందని ఆందోళన చెందారు. పేదవారి ఆకలిని తేచి కష్టసుఖాల్లో నిలిచేదే నిజమైన రంజాన్ పండుగని అన్నారు. ముస్లిం సోదరులు అన్ని వర్గాల ప్రజలకి దానధర్మాలు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఉపదేశించారు. పొరుగింటి వారుతో ప్రేమానురాగాలతో ఉండాలని దేశ సమగ్రత, అభివృద్ధి కోసం అందరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఉపవాసం వల్ల ధార్మిక కార్యం తో పాటు ఆరోగ్యంగా, మానసికంగా దృఢంగా ఉంటామని అన్నారు. ముస్లిం సోదరులు వితంతు మహిళలను, ఆనాధలను, వృద్ధులను, రోగాల బారిన పడిన వారిని ఆదుకొని వారికి ధైర్యంగా నిలబడాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని బాలబాలికలకు చదివించాలని విజ్ఞప్తి చేశారు. ప్రార్థనలో మత పెద్దలు ముల్లా షబ్బీర్ సాబ్, అబ్దుల్ సుబాన్,కొలిమి వాహిద్, ముల్లావలి,శాలి ఫక్రుద్దీన్ సాబ్, పింజారి సనావుల్లా,మౌల్వీలు హబీబుల్లా జామయి, సమీయుల్లా జామయి, సైపుల్ల జామయి,జుబేర్ జామయి,అబ్దుల్ ఫాతిర్, అక్రమ్ జామయి,సుభాన్, కి ఫాయతుల్లా జామైయి, ముస్లిం సోదరులు, సోదరిమణులు, చిన్నారులు భారీ సంఖ్యలో ప్రార్థనలో పాల్గొన్నారు.ప్రపంచ శాంతి కోసం, వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడిపంటలు కళకళలాడుతూ అందరూ ఆరోగ్యంగా సుఖంగా ఉండాలంటూ హబీబుల్లా జామాయి దువా చేశారు.ఉమ్రాకు వెళ్లిన సోదరులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉమ్రా విజయవంతం కావాలని దువా చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని వందవాగలి, గజ్జహల్లి, ఎల్లార్తి, సులువాయి, చిన్నహ్యాట, ఇంగలదహాల్, నేరనికి, కొత్తపేట,కొగిలతోట, హెబ్బటం, పెద్ద గోనెహాల్,ముద్దటమాగి తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈద్గాలకు వెళ్లి నమాజ్ చేశారు.ఎస్ ఎస్ వి అంగడి యజమాని శాలి షేక్షావలి ముస్లిం సోదరులకు త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక చిన్న మసీద్ (శాలి మసీదు)ని రంగురంగుల విద్యుత్ దీపాలకు అలంకరించారు.ఆలూరు సీఐ రవిశంకర్ రెడ్డి, హోళగుంద ఎస్సై దిలీప్ కుమార్ గురజాల పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# యువతకు 'ఉగాది' కానుక 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం

### యువతకు బంగారు భవిష్యత్తు స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి
### జాబ్ క్యాలెండర్ కేవలం ప్రకటన కాదు నిరుద్యోగ యువతకు ఇచ్చిన భరోసా




**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :** రాష్ట్ర యువతకు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించడం హర్షణీయమని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ముందుకు సాగుతూ, యువత ఆశయాలకు అనుగుణంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నియామకాల ప్రక్రియను వేగవంతం చేశారని పేర్కొన్నారు.రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఇప్పటికే 6,28,347 ఉద్యోగాలను కల్పించి యువతలో నూతన ఆశలు నింపిందన్నారు. దాదాపు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తూ, సుమారు 25 లక్షల ఉద్యోగాల సృష్టి దిశగా దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం గర్వకారణమని తెలిపారు.డీఎస్సీ, మెడికల్ రంగంలో 30,607, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల్లో 2,48,906, నైపుణ్యాభివృద్ధి ద్వారా 1,46,627, పారిశ్రామిక రంగంలో 95,174, గ్రామ/వార్డు సచివాలయాల్లో 64,035, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ రంగంలో 13,866, పర్యాటక రంగంలో 5,028 ఉద్యోగాలు ఇప్పటికే కల్పించినట్లు వివరించారు.నోటిఫికేషన్ విడుదల నుంచి పరీక్షలు, ఫలితాలు, నియామకాల వరకు ప్రతి దశలో స్పష్టమైన గడువులు నిర్ణయించడం అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరమని, గందరగోళం లేకుండా ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావడానికి ఇది దోహదపడుతుందని అన్నారు.జాబ్ క్యాలెండర్ ద్వారా పారదర్శకంగా, వేగవంతంగా నియామక ప్రక్రియను పూర్తి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేస్తూ, ఈ కార్యక్రమం యువతకు బంగారు భవిష్యత్తుకు నాంది అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన పొగాకు, మిర్చి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

### -- సిపిఎం డిమాండ్.



**కూనవరం, మార్చి21.( ప్రజా జ్యోతి ) :** పోలవరం జిల్లా కూనవరం, వి.ఆర్.పురం, ఎటపాక మండలాల్లో గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు పొగాకు, మిర్చి పంటలు, పండించి ఆరబెట్టిన పొగాకు మిర్చి తీవ్రంగా దెబ్బతిని రైతాంగం కోలుకోలేని విధంగా నష్టపోయిందని, ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన స్పందించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ పోలవరం జిల్లా కార్యదర్శి బొప్పెన.కిరణ్ డిమాండ్ చేశారు.?పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ (ముంపు) ముప్పు పొంచి ఉండటంతో, భయం మధ్య రైతులు ఈ ఏడాది పంటలను ఆలస్యంగా సాగు చేయాల్సి వచ్చింది. దీనివల్ల దిగుబడి ఇప్పటికే గణనీయంగా తగ్గింది. అడుగడుగునా కష్టాలే ఎదురవుతున్న తరుణంలో, ఇప్పుడు కురిసిన అకాల వర్షాలు పండించి చేతికి అందిన పంటను రైతుల ఆశలను పూర్తిగా అడియాశలు చేశాయి. అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పొగాకు, మిర్చి పంటలకు ఎకరాకు లక్ష రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలి. రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి, నష్టపోయిన ప్రతి రైతు వివరాలను నమోదు చేయాలి. నష్టపోయిన రైతులందరికీ పాత సాగు రుణాలను మాఫీ చేసి, కొత్త రుణాలను మంజూరు చేయాలి. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వస్వం కోల్పోయి నిర్వాసితులుగా మారిన ఈ ప్రాంత రైతులను, ప్రకృతి వైపరీత్యాల నుండి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది."పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ఒకవైపు, అకాల వర్షాల వల్ల మరోవైపు రైతులు నలిగిపోతున్నారనీ, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తెలగాని నాగరాజు. గడ్డిపాటి షణ్ముఖరావు. నోముల సత్యనారాయణ. తాళ్లూరి శ్రీనివాసరావు. సిపిఎం పట్టణ కార్యదర్శి కొండ ఈశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు.

### అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై తెలుగుదేశం పార్టీ అరకు ఇంచార్జ్ దో న్నుదొర గ్రామ గ్రామాలలో విస్తృత ప్రచారం.
### పాల్గొన్న అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు.



**అనంతగిరి మండలం. మార్చి 21. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. :** రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల ఆకర్షణ పై దృష్టి పెట్టింది ఇందులో భాగంగానే ఏ. ఎం.ఎన్ ఎస్.సంస్థ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధం కావడంతో ప్లాంట్ ఏర్పాటు వల్ల ఉపయోగాలను తెలుగుదేశం పార్టీ ప్రజలకు వివరించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం. ఎగు శోభ గ్రామపంచాయతీ పరిధి ఎగువ శోభ. మరద గూడ. కొత్తవలస. హెక్టాగూడ. టొకూరు గ్రామపంచాయతీ పరిధి బోర్రజంక్షన్. పెద్ద బిడ్డ గ్రామపంచాయతీ పరిధి. మేడపర్తి గ్రామాలలో శనివారం నాడు అనంతగిరి మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అధ్యక్షతన అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సివేరిదోన్నదొర ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు కాబడుతున్న భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు యొక్క ఉపయోగాలు.అన్నదాత సుఖీభవ కార్యక్రమాల పైదొరప్రచారంచేసి ఉపయోగాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు జమ కాకపోతే నేరుగా తనకు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో యువతీ.యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని. కూటమి ప్రభుత్వానికి అండగా నిలిస్తే రాబోయే రోజుల్లో ప్రజలు మరింత అభివృద్ధి పథకాలు చూస్తారని దొర అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు. ఎస్టీ.సెల్ అధ్యక్షుడు శంకర్రావు. పార్టీ సీనియర్ నాయకుడు భీమన్న. అరకు నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు. మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు భీమరాజు. అరకు నియోజకవర్గం మహిళా అధికార ప్రతినిధి పాంగిరాద. మండల క్లస్టర్ ఇంచార్జి బాబి. అరకు మండలదేశం పార్టీ నాయకులు. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పవిత్రతకు ప్రతి రూపం రంజాన్

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,మార్చి 21 :** ముస్లింలకు రంజాన్ ఉపవాసాలు ముగిసినందున వీరంతా ఈద్–ఉల్–ఫితర్ ఘనంగా జరుపుకున్నారు.ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ సంపూర్ణంగా అవతరించిన మాసం రంజాన్.ఈ రంజాన్ మాసం ను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారు.ఈ మాసాన్ని దైవమాసంగా ముస్లింలు విశ్వసిస్తారు.నెల రోజుల పాటు ఉపవాసాలు,దీక్షలు,ఆధ్యాత్మిక చింతన,దానాలు ధర్మాలు ఇవన్నీ రంజాన్ మాసంలో భాగం.ప్రతి ముస్లిం జీవిత సార్థకత కు దేవుడిచ్చిన వరం రంజాన్. నెలవంక తో ప్రారంభం అయిన రంజాన్ మాసం మళ్ళీ నెల బాలచంద్రుడు కానరావడం తో ముగుస్తుంది.పవిత్ర రంజాన్ మాస చివరి రోజున పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకుంటారు. క్రమశిక్షణ,దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే పవిత్ర రంజాన్ మాసం.ఇస్లాంలో అంటరానితనం లేదు.రాజు,రైతు,ధనిక,పేద,జాతి, వర్గ భేదాలు లేకుండా అందరూ ఒకరికొకరు భుజం భుజం,పాదానికి పాదం కలిపి నమాజ్ కై రోజుకు 5 సార్లు నిలబడి విశ్వమానవ సోదరభావాన్ని చాటుతారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షను ఆచరించడం విధితమే.ఉదయాన్నే అన్న పానాదులు సేవించడాన్ని సహారీ అంటారు.తిరిగి సాయంత్రం ఉపవాస దీక్ష విరమించి ఆహారం పదార్థాలు సేవించడం ఇఫ్తార్ అంటారు.ముస్లింలకు ముఖ్యమైన 5 విదులైన ఇమాన్,నమాజ్, జకాత్,రోజా, హజ్ లలో రోజాను రంజాన్ మాసంలో త్రికరణశుద్ధితో ఆచరిస్తారు.ఉపవాసాన్ని



అరబ్బీలో 'సౌమ్'అని ఉర్దూ భాషలో రోజా అని పిలుస్తారు.ఉర్దూ భాషలో రోజా అంటే ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఆహార పానీయాలు సేవించకుండా నో వాంఛలకు దూరంగా ఉండడం అని ఇమామ్ లు తెలియజేశారు. నెలరోజులపాటు రంజాన్ దీక్షలు పాటించిన ముస్లిం లు మాసం అనంతరం షవ్వాల్ మాసపు మొదటి రోజు జరుపుకునే పండుగే ఈద్–ఉల్–ఫితర్ అని నమాజ్ చదివించిన ఇమామ్ లు రయ్యాన్,నయీం లు తెలిపారు. గత రంజాన్ సందర్భంగా ఈద్గా వద్ద ముందస్తు ఏర్పాట్లు మదీనా మసీద్ కమిటీ ప్రెసిడెంట్ షేక్. చాంద్ పాషా,వైస్ ప్రెసిడెంట్.షేక్. ఖాదర్ బాబా,జామియా మసీదు కమిటీ సభ్యులు ఉస్మాన్,పాషా,చేశారు.

# మరో రెండు మృతదేహాలు లభ్యం

**కుక్కునూరు,ప్రజా జ్యోతి మార్చి 21 :** గోదావరిలో గల్లంతైన యువకుల కోసం కుక్కునూరు పోలీసులు నిరంతరాయంగా పనుచేశారు.శుక్రవారం ఏడుగురు యువకులు నదిలో స్నానానికి వెళ్లగా అందులో ఐదుగు6 యువకులు గల్లంతు కాగా,ఇద్దరు యువకులు ప్రాణాలతో బయట పడ్డారు.శుక్రవారం వారం ముగ్గురు యువకులు ఆచూకీ దొరకగా,శనివారం ఉదయం ఆరు గంటల నుంచే కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి తన సిబ్బంది కానిస్టేబుల్ మధు,సుకుమార్,ఎస్ డీ ఆర్ ఎఫ్,డ్రోన్ బృందాలతో కలసి గాలింపు చర్యలు చేపట్టారు.ఎప్పటికప్పుడు పరిస్థితిని దగ్గరుండి పర్యవేక్షిస్తున్న కుక్కునూరు ఎస్సై రాజారెడ్డి జిల్లా ఎస్పీ ప్రోత్సహంతో డ్రోన్ బృందాలను పంపించారు.డ్రోన్ సహాయం తో రెండు మృతదేహాలను గురించి పై అధికారులకు సమాచారం అందించారు.వేసవి సెలవుల్లో సరదా కోసం నదీ జలాల్లో దిగాలంటే ముందుగా ఆ ప్రాంతం పై అవగాహన చేసుకుని ఉండాలని,పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఎస్సై రాజారెడ్డి తెలిపారు.ఇక ఈ విషయం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టి సకాలంలో చర్యలు చేపట్టిన సిఐ రమేష్ బాబు ను,ఎస్సై రాజారెడ్డి ను,కానిస్టేబుల్ మధు,హెడ్ కానిస్టేబుల్ సుకుమార్ ను పలువురు ప్రశంసించారు.



# రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుట్ట శివ నీలకంఠ

**ఎమ్మిగనూరు మార్చ్ 21(ప్రజా జ్యోతి ):** ముస్లిం మైనార్టీ అధ్యక్షులు కాశీం బేగ్, కర్నూలు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ ఆహ్వానం మేరకు వారి స్వగృహాన్ని సందర్శించిన బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ,ఈ సందర్భంగా మహబూబ్ బేగ్ గారితో పాటు వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా కలుసుకుని, వారికి హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పరస్పర సౌహార్దం, సోదరభావం మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, సమాజంలో శాంతి, ఐక్యతలు నెలకొనాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం యూత్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, కర్నూలు జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, సోషల్ మీడియా కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సయ్యద్ చాంద్ బాషా, పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము రాజశేఖర్, పాల శ్రీనివాసరెడ్డి, జిల్లా చేనేత అధ్యక్షులు శివ ప్రసాద్, జిల్లా చేనేత హస్తకళ అధ్యక్షులు చేనేత మల్లి, జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ మధుబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి గౌరవ మహబూబ్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి,15 వ వార్డ్ ఇంచార్జ్ ఫయాజ్, పట్టణ కార్యదర్శి కర్రే రాముడు, పట్టణ జనరల్ సెక్రెటరీ జేరుబండి రఘువీర్,మండలం సెక్రటరీ తిమ్మాపురం బజారి, తిమ్మాపురం వీరాంజి, ముస్లిం సోదరులు, వైయస్ఆర్ సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# విప్లవ వీరుడు 'అల్లూరి సీతారామరాజు' నాటక ప్రదర్శన..



**కాకినాడ జిల్లా మార్చి 21( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రత్తిపాడు మండలం వొమ్మంగి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి నిర్వహించిన "అల్లూరి సీతారామరాజు" చారిత్రాత్మక నాటక ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. శ్రీ సిద్ధిలక్ష్మి గణపతి నాట్యమండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రదర్శనను తిలకించేందుకు భక్తులు, నాటక ప్రియులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

-- **అల్లూరిగా గుబ్బల శివశంకర్ అద్భుత నటన..**మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్రలో గుబ్బల శివశంకర్ తన గంభీరమైన వాచకం, నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. తెల్లదొరల పాలనకు వ్యతిరేకంగా అల్లూరి చేసిన పోరాట ఘట్టాలు చూస్తున్నంత సేపు ప్రేక్షకుల్లో దేశభక్తి ఉప్పొంగింది. గంటం దొరగా కనకం, మల్లు దొరగా సాధనాల అప్పన్న, గోవిందుగా గొల్లపల్లి బ్రహ్మాజీ తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు.

-- **ఆకట్టుకున్న సాంకేతిక విలువల..** ప్రముఖ రచయిత పడాల రామారావు రచనలో, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత తటవర్తి సత్యనారాయణ దర్శకత్వంలో రూపొందిన ఈ నాటకం అత్యున్నత ప్రమాణాలతో సాగింది. రత్తి పాత్రలో వైజాగ్ కు చెందిన సాహితీ రెడ్డి, కోయ పిల్లగా పాలకొల్లుకు చెందిన పల్లవి నటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తోలేటి వీర విష్ణు, ముట్టపర్తి నరేష్, పట్నాల చిట్టిబాబు తదితరులు తమ నటనతో నాటకానికి ప్రాణం పోశారు.ఈ కార్యక్రమ విజయంలో ఆర్గనైజర్ సూరవరపు రమేష్, తోలేటి రామకృష్ణల కృషిని గ్రామస్తులు అభినందిచారు.

# రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే బీవీ..



**ఎమ్మిగనూరు మార్చ్ 21(ప్రజా జ్యోతి ):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణంలోని స్టేట్ బ్యాంక్ సమీపంలోని ఈద్గా మరియు ఈద్గా జామియా మసీద్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారు పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ప్రార్థనల్లో పాల్గొని, రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గారి తరఫున కూడా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ పరస్పర సౌభ్రాతృత్వం, శాంతి, దయా గుణాలు మరియు సేవాభావాన్ని పెంపొందించే పవిత్రమైన పర్వదినమని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, కౌన్సిలర్లు, వార్డ్ ఇన్‌చార్జీలు, టీడీపీ కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు, స్థానిక కూటమి పార్టీ నాయకులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# సమసమాజ స్థాపన లక్ష్యంగా యూటీఎఫ్ పయనం

ఘనంగా మహానేత అప్పారి వెంకటస్వామి వర్ధంతి సభ

ఉపాధ్యాయ హక్కుల కోసం నిరంతర పోరాటం -- నాయకుల నినాదం



**కూనవరం, మార్చి 21 (ప్రజాజ్యోతి):** సమసమాజ స్థాపనే లక్ష్యంగా యూటీఎఫ్ పనిచేస్తోందని నాయకులు పేర్కొన్నారు. కూనవరం మండలం పెదార్కూరు కాలనీలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అనిగె నాగేశ్వరావు అధ్యక్షతన వ్యవస్థాపకులు మహానేత అప్పారి వెంకటస్వామి 26వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల ఇంచార్జి, జిల్లా కార్యదర్శి యు. వెంకటనారాయణ మాట్లాడుతూ, యూటీఎఫ్ ఏర్పాటుకు ఆ కాలంలో చారిత్రక అవసరం ఉందని తెలిపారు. అన్ని ప్రాంతాలు, అన్ని క్యాడర్లు, మేనేజ్‌మెంట్లు కలిసి ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడమే సంఘం లక్ష్యమన్నారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ వంటి ఆశయాలతో ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా యూటీఎఫ్ ఎదగడానికి అప్పారి వెంకటస్వామి చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. సంఘం కోసం తన 14 సంవత్సరాల సేవను త్యాగం చేసి, తన జీవితాన్ని, జీతాన్ని సంఘ అభివృద్ధికి అంకితం చేసిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరుగా ఆయనను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు, మండల కోశాధికారి యం. రాంబాబు, కుమారి, ఆనంద్, గీతా ప్రియాంక, మహతి తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి నమాజులో పాల్గొన్న మంత్రి గారి తనయుడు నిశ్చల్ నాగిరెడ్డి

గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి



**రాయచోటి మార్చి 21 ప్రజా జ్యోతి :** మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తనయుడు మండిపల్లి నిశ్చల్ నాగిరెడ్డి రాయచోటి పట్టణ ఈద్గాలో ముస్లిం ల తో కలిసి ప్రార్థనల్లో పాల్గొని రాయచోటి నియోజకవర్గం ప్రజలు మరియు ముస్లిం సోదరులందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని దువా చేశారు.ఈయనతో పాటు వేలాది మంది ముస్లింలు ఈద్గాలో పాల్గొని నమాజు చేశారు.అనంతరం గాజుల ఖాదర్ బాషా మాట్లాడుతూ ఇస్లాంలో రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని ఈ మాసంలో ముస్లిం సోదరులు ఒక్కపొద్దు ఉండి ప్రార్థనలు చేస్తారని వారి కష్టాలు మరియు కోరికలు తీర్చమని అల్లాతో అడుగుతారని చెప్పారు అల్లా వారి కోరికలను తీర్చాలని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేశారు.

## ఇమామ్, మౌజన్లకు నిధుల విడుదల హర్షణీయం

–టీడీపీ మండల కన్వీనర్ ఖాసిం వలి.



**నందవరం మార్చి 21 (ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హయంలో ముస్లింల అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్ర బాబు నాయుడుతోనే సాధ్యమని ఇమామ్, మౌజన్లకు 45 కోట్లు విడుదల చేయడం హర్ష ణీయమని నందవరం మండల టీడీపీ కన్వీనర్ ఖాసిం వలి అన్నారు. శనివారం పాత్రికేయ సమా వేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇమాము లకు 5 వేలు, మౌజన్లకు రూ.10 వేలు చొప్పున గౌరవ వేతనం ఆరు నెలల బకాయిలు ఒకేసారి జమ చేయడం సంతోషకరం. ముస్లింల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇప్పటి వరకు ఇమామ్, మౌ జన్లకు 180 కోట్లు కూటమి ప్రభుత్వం సహాయం చేసిందని వెల్లడించారు. మరో పక్క హజ్ యాత్రకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తుందన్నారు. నిధులు విడుదల చేయడం పట్ల సీఎం చంద్రబా బుకు, ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫారుక్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అనంతపురం గంగమ్మ తల్లి ప్రత్యేక పూజలు

తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్



**రామాపురం మార్చి 21 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంతెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్ అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లికి తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్ అమ్మవారికి పట్టు వస్త్రాలు మరియు తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం పిల్లిండ్ల మహేష్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రామాపురంమండలం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ శ్రీ గంగమ్మ తల్లిని పార్థించారు.

# ముస్లిం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటా

: పిసిసి మెంబర్ ధర్నాల కోట శ్రీను



**కాకినాడ జిల్లా మార్చి 21(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** రంజాన్ పండుగను పురస్కరించుకుని ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఒక నిరుపేద ముస్లిం కుటుంబానికి ఆర్థిక వెసులుబాటు కల్పించేలా నిత్యావసరాలను పంపిణీ చేశారు. నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ నేత, పిసిసి మెంబర్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పండుగ కానుకగా సదరు కుటుంబానికి బియ్యం, కూరగాయలను అందజేశారు.

**ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ :** పేద కుటుంబాలకు అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి సత్తిబాబు, గాలి వెంకటరమణ, కందిమల్ల శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీలు



**రామాపురం మార్చి 21 ప్రజా జ్యోతి :** రామాపురం మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి నీలకంఠరావుపేట వైయస్సార్ పార్టీ మైనార్టీ నాయకులు జాఫర్ బేగ్ ఆధ్వర్యంలో శనివారం సుద్దమాల పంచాయతీ ఎర్రం రెడ్డి గారి పల్లి మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లి రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మైనార్టీ నాయకులను పేరుపేరునా పిలిచే అలింగణం చేసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు భక్తితోకాతో రమైన ఉపవాస దీక్షలు ఉండి అల్లా కృపకు పాత్రులై ముస్లిం మైనారిటీలకు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు హిందువులు మైనారిటీలు సోదరుభావంతో కలిసి మెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు ఈ సమావేశంలో పాల్గొన్న మైనార్టీ నాయకులు అలీ ఖాన్ దర్బార్ ఇంతియాజ్ ఇలియాజ్ ఖతీబ్ చాంద్ భాష అజీస్ఆంజద్ అలీఖాన్ సిరాజ్ అల్లావుద్దీన్ దవలత్ ఖాన్ మహమ్మద్ హుస్సేన్ జమీల్ దౌషిత్ రహంతుల్లా డియర్ దర్బార్ వినాయకుల్లా ఫయాద్ రియాజ్ ఆన్సర్ బేగ్ సయ్యద్ మునీర్ తదితరులు కలిశారు.

# అత్యంత అంగరంగ వైభవంగా శ్రీ గోగులమ్మ జాతర

## శాస్త్రోత్తంగా అమ్మవారికి పూజలు



**పోడూరు, ( ప్రజా జ్యోతి ), – మార్చి–21 :** పోడూరు మండలం కవిటం గ్రామంలో వేంచేసియున్న భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి.. మహిమ మా తల్లి శ్రీ గోగులమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం వేద పండితులు అభిషేకాలు, కుంకుమ పూజలు శాస్త్రోత్తంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు. వీధి దీపాలు పుష్పాలంకరణతో ఆలయ ప్రాంగణం ఆకర్షిణింగా నిలిచింది. శనివారం సాయంత్రం ఆర్కెస్ట్రా నిర్వహించారు. 22న సాయంత్రం మహా అన్నసమారాధన నిర్వహించనున్నారు. యావన్మంది భక్తులు కుటుంబసమేతంగా విచ్చేసి అమ్మవారి అన్నప్రసాదములు స్వీకరించాలని, ఈ అన్నసమారాధనకు విరాళాలు ఇచ్చుదాతలు ఆలయ కమిటి భైరెత్తి వేంకటేశ్వర శ్రీనివాస్ 9490983855, పైపూరి బాల వెంకట సత్యనారాయణ 9908407561 నంబర్లకు సంప్రదించాలని కోరారు. బైరెత్తి వేంకటేశ్వరశ్రీనివాస్ (ప్రెసిడెంట్), పైపూరి కాశీ విశ్వేశ్వరరావు(వైస్ ప్రెసిడెంట్),పైపూరి బాలవెంకటసత్యన్నారాయుడు (సెక్రటరీ),పోలిగెట్టె హరికృష్ణ (జాయింట్ సెక్రటరీ),పోనిశెట్టి హనుమంత్ (ట్రెజరర్),పోలిశెట్టి కోటేశ్వరరావు, పోలిశెట్టి శ్రీనివాసు, పోలిశెట్టి శంకర్రావు. పై పూరి త్రినాథ నా గ్ట?ంవరరావు, సంగడి పో సంతోష్ కుమార్,చైత్తి ఎల్లాప్రసాద్ కుమార్ తదితల్లి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కంబదూరు లోఘనంగా రంజాన్ వేడుకలు..

**కంబదూరు మార్చి 21 (ప్రజా జ్యోతి) న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించిన ముస్లిం సోదరులు తొలుత ముస్లిం సోదరులందరూ జామియా మసీద్ దగ్గరకు చేరుకొని అక్కడి నుంచి ర్యాలీగా ఈద్గా మైదానంకు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో చేరుకుని రంజాన్ పర్వదిన సందర్భంగా ఈద్–ఉల్–ఫితర్ ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం రంజాన్ పర్వదిన విశిష్టత గురించి యూసఫ్ మౌలానా ముస్లిం సోదరులకు తెలియజేశారు. అనంతరం మౌలానా దువా చేస్తూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దువా చేశారు. అనంతరం ముస్లిం సోదరులంతా కలిసి రంజాన్ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు. అక్కడికి విచ్చేసిన



ముస్లిం సోదరులందరికీ నన్నారి, వాటర్ బాటిల్ లను



ముస్లిం యువకులు అందజేశారు.

# దీక్షకు పట్టుదలకు భక్తికి ప్రతీక రంజాన్( ఈద్ ముబారక్)

**రామాపురం మార్చి 21 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం దీక్షకు పట్టుదలకు భక్తికి రంజాన్( ఈద్ ముబారక్) అని తెలుగుదేశం నియోజవర్గం యువ నాయకులు మంత్రి కుమారుడు నిచ్చన్ నాగిరెడ్డి మేనల్లుడు మౌర్య రెడ్డి అన్నారు.మండలంలోని చెరువులో శనివారం రంజాన్ పండుగ పురస్కరించుకొని టిడిపి మండల మైనార్టీ నాయకుడు అజం ఇచ్చిన విందుకు వారు హాజరై మాట్లాడుతూ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో రంజాన్ పండుగ( ఈద్ ముబారక్) శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఐకమత్యంతో పండుగ వేడుకను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు మైనారిటీ సోదరులు నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి నేడు భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటున్నారు తమ హిందూ



స్నేహితులను ఆప్యాయతతో ఇంటికి పిలిచి విందు ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సురేంద్ర నాథ్ రెడ్డి రాజంపేట పార్ల



మెంట్ నియోజకవర్గం టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి గంపల వెంకటరమణ డాక్టర్ శ్రీనివాసులు మల్లికార్జునగ్రామ టిడిపినాయకులుమైనారిటీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ నేతలు,,

నేడు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన బనగానపల్లె మండలం, పలుకూరు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు బనగానపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో పార్టీలోకి చేరిన దూదేకుల ఈదుర్ష, దూదేకుల దస్తగిరి, దూదేకుల భాష, దూదేకుల హుస్సేన్, బషీర్, ఫరీద్, పత్తికొండ మధు, పత్తికొండ రాముడు, తదితర నేతలు,పలుకూరు గ్రామానికి చెందిన దాదాపు 30 మంది వైసీపీ నేతలను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ జెండాను కప్పిన మంత్రి బిసి జనార్దన్ రెడ్డి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక టిడిపి నాయకులు అంబల రామకృష్ణారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రమేష్ బాబు, వలేపు శంకర్,రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ను చూసి



తెలుగుదేశం పార్టీలో చేరామన్న ఆయా నేతలుగత 20 నెలల్లో బనగానపల్లెలో మంత్రి ఆధ్వర్యంలో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకుందన్న కొత్తగా పార్టీలోకి చేరిన నేతలు,



బనగానపల్లె అభివృద్ధి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో మాత్రమే సాధ్యమని భావించి ఆయనకు మద్దతుగా తెలుగుదేశం పార్టీలో చేరమన్న నేతలు,

# అంబాపురం శ్రీ అభయాంజనేయ స్వామి వైభవంగా శనివారం పూజలు.

**చాగలమర్రి , మార్చి 21( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం అంబాపురం గ్రామంలో ( మూడురాళ్ళపల్లె గ్రామం వెళ్ళే దారిలో ) శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రతి శనివారం వైభవంగా పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ ప్రధాన అర్చకులు శంకరాచారి తెలిపారు.పూజారి మారుతి ప్రసాద్ ఆధ్వర్యములో గణపతి పూజ నిర్వహించారు.ప్రతి శనివారం దాదాపుగా 500 మంది నుంచి 1000 మందికి పైగా రాత్రి అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.భజన బృందంతో ప్రతి శనివారం భజన కార్యక్రమం చేస్తున్నారు. పూజకు ఉభయదారులుగా పోరుమామిళ్ళ పుల్లారెడ్డి ధర్మపత్ని యశోదమ్మ , మోహన్ కృష్ణ ధర్మపత్ని శివలక్ష్మి ,కుమార్తెలు హర్షిత , ప్రజ్ఞ శ్రీ పాల్గొన్నారు.అల్పాహార దాతలుగా యం. సి నరసింహారెడ్డి ధర్మపత్ని లక్ష్మీనరసమ్మ కుమారుడు నవీన్ కుమార్ రెడ్డి ధర్మ



పత్ని నాగజ్యోతి కుటుంబ సభ్యులు పాల్గొ న్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు కేసుల వేగవంతం -- కఠిన శిక్షలే లక్ష్యం: జిల్లా ఎస్పీ

**బాపట్ల మార్చి 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో కోర్టు వ్యవహారాల నిర్వహణను మరింత ప్రభావవంతంగా మార్చాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, స్పష్టం చేశారు. కోర్ట్ మానిటరింగ్ సిబ్బందితో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశం హైబ్రిడ్ విధానంలో నిర్వహించబడగా, కోర్ట్ కానిస్టేబుళ్లు ప్రత్యక్షంగా, ఇతర పోలీస్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు.కేసుల విచారణలో ఆలస్యం లేకుండా చూసుకోవడం, ప్రతి దశను సమయానికి పూర్తి చేయడం అత్యంత అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా ఛార్జ్ షీట్లు దాఖలు చేసిన వెంటనే తదుపరి చర్యలు వేగవంతం చేయాలని, సమన్లు, వారెంట్లు అమలు విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు.సాక్షులు కోర్టుకు హాజరయ్యే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవడం, వారికి తగిన మార్గదర్శకాలు అందించడం కోర్ట్ సిబ్బంది ప్రధాన బాధ్యతగా ఉండాలని చెప్పారు. కోర్టు--పోలీస్ స్టేషన్‌ల మధ్య సమన్వయం మెరుగుపడితేనే కేసుల తీర్పులు త్వరగా వెలువడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ట్రయల్‌కు సంబంధించిన వివరాలను సీసీటీఎన్ఎస్‌లో నిరంతరం అప్డేట్ చేయడం, కోర్టు రికార్డులను సక్రమంగా నిర్వహించడం, నెలవారీ ప్రణాళికతో ముందుకు సాగడం అవసరమని సూచించారు. బెయిల్, రిమాండ్ అంశాల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో సమన్వయం పెంచాలని ఆదేశించారు.హత్య, అత్యాచారం, పోక్సో, ఎన్‌డిపిఎస్ వంటి గంభీర కేసుల్లో ప్రత్యేక దృష్టి సారించి, విచారణ వేగాన్ని పెంచి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం త్వరగా అందాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.విధుల్లో నిర్లక్ష్యం




సహించబోమని హెచ్చరిస్తూనే, సమర్థంగా పనిచేసే సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, కోర్ట్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా పరిచయాలు అమ్మాయిలను ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయి

స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు ఎంతోమంది ఆడపిల్లల పాలిట శాపంగా మారుతోందని హైదరాబాద్ నగర సీపీ సజ్జనార్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వినియోగం పెరిగిన తర్వాత అపరిచితులతో ఏర్పడుతున్నపరిచయాలు యువతుల ను ఊహించని ప్రమాదాల్లోకి నెట్టివేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా హెచ్చరించారు."ఇటీవల కాలంలో ఈ తరహా విషాదకర ఘటనలు నా దృష్టికి ఎక్కువగా వస్తున్నాయి. ఆ కథనాలు చూశాక ఎంతో బాధనిపిస్తోంది. సైబర్ నేరగాళ్లు అందమైన యువకులు లేదా సినీ నటుల ఫోటోలను డీపీలుగా పెట్టుకుని నకిలీ ఖాతాలతో అమ్మాయిలకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి వాటిలో ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతున్నారు. ఆ మాయమాటలకు ఆకర్షితులై కొందరు ఆడపిల్లలు వారిని గుడ్డిగా నమ్మి తమ వ్యక్తిగత ఫోటోలను, వీడియోలను పంచుకుంటున్నారు" అని తెలిపారు. ఆ ఫోటోలను వారితో పంచుకోగానే ఆ అపరిచితులు రాక్షసులుగా మారిపోయి వాటిని అడ్డంపెట్టుకుని బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. వాటిని మార్ఫింగ్ చేసి డబ్బులు కావాలని, భౌతికంగా కలవాలని వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. పరువు పోతుందన్న భయంతో, ఈ విషయాన్ని ఇంట్లో చెప్పలేక కొందరు అమ్మాయిలు అడిగినంత డబ్బులు ముట్టజెబుతూ తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారని, ఈ వేధింపులు తాళలేక కొందరు తమ ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారుఆడపిల్లలకు విజ్ఞప్తి ఒక్కటేనని, మీకు ఆన్‌లైన్‌లో ఇలాంటి సమస్య లేదా అన్యాయం ఎదురైతే అస్సలు భయపడవద్దని, ఆ సైబర్ నేరగాళ్ల బ్లాక్



మెయిలింగ్‌కు లొంగవద్దని, ప్రాణాలు తీసుకోవద్దని సూచించారు. వెంటనే ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు లేదా స్నేహితులకు చెప్పాలని అన్నారు. ఏమాత్రం సంకోచించకుండా డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మీకు అండగా పోలీసులు ఎల్లప్పుడూ ఉంటారని హామీ ఇచ్చారు.తల్లిదండ్రులు కూడా పిల్లలతో కాస్త సమయం గడుపుతూ, వారు ఆన్‌లైన్‌లో ఏం చేస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనేదానిపై గమనిస్తూ ఉండాలని సూచించారు.ఫేక్ ప్రొఫైల్స్, ఫేక్ నెంబర్లు, వీపీఎన్‌లు వాడితే పోలీసులకు పట్టుబడబోమని సైబర్ నేరగాళ్లు భ్రమల్లో ఉండవద్దని, మీరు ఎక్కడున్నా సరే పట్టుకొచ్చి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లలు సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉంటూ, అన్యాయం జరిగితే ధైర్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

## పెద్దమండెం పట్టణంలో మిన్నంటిన రంజాన్ సంబరాలు....

# భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు?

**పెద్దమండెం** : క్రమశిక్షణ, దాతృత్వం, సోదరభావానికి ప్రతీకగా నిలిచే రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగను పెద్దమండెం మండల కేంద్రంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల పాటు అత్యంత నిష్ఠతో ఉపవాస దీక్షలు విరమించిన అనంతరం, ముస్లింలు తమ ఆరాధ్య దైవమైన అల్లాహ్‌ను స్మరిస్తూ ఈద్గా మైదానానికి భారీగా చేరుకున్నారు. ఆధ్యాత్మిక శోభతో మురిసిన ఈద్గా పెద్దమండెం పట్టణంలోని ఈద్గా మైదానం ముస్లిం భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజాము నుంచే నూతన వస్త్రాలు ధరించిన అబాలగోపాలం ఈద్గాకు చేరుకోవడంతో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అల్లాహ్ అక్బర్ అంటూ భగవంతుని నామస్మరణతో పరిసర ప్రాంతాలన్నీ మారుమోగాయి.?లోక కల్యాణం కోసం ప్రత్యేక దువా ?వేలాదిమంది భక్తులు ఒకే చోట చేరి సామూహిక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు ఖురాన్ సందేశాన్ని పఠించారు. అనంతరం ముస్లిం సోదరులు లోక కల్యాణం కోసం, దేశం సుభిక్షంగా ఉండాలని, ?మత సామరస్యానికి ప్రతీక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని 'ఈద్ ముబారక్' తెలుపుకుంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కులమతాలకు అతీతంగా నిర్వహించిన ఈ వేడుకలు మత సామరస్యానికి అద్దం పట్టాయి. రేణిగుంట పట్టణంలో కూడా ఇదే తరహాలో భక్తి భావం వెల్లివిరిసింది.?పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు?భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈద్గా వద్ద పోలీస్ యంత్రాంగం పటిష్ట బందోబస్తు నిర్వహించింది. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ఎండ తీవ్రత దృష్ట్యా స్వచ్ఛంద సంస్థలు ముందస్తు ఏర్పాట్లు చేశాయి. శాంతియుత వాతావరణంలో పండుగ జరగడంతో ముస్లిం పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.



## జీవన్ రెడ్డి నివాసంలో 'బ్రేక్ ఫాస్ట్' రాజకీయం

# మంత్రుల బుజ్జగింపులు ఫలించేనా?

**కరీంనగర్ :** దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్రను పోషించిన సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని దారికి తెచ్చుకునేందుకు అధికార పార్టీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. పార్టీ ఫిరాయింపులు, వలస నేతల ప్రాధాన్యతపై రగిలిపోతున్న జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు మంత్రుల బృందం రంగంలోకి దిగింది. ఈ ఉదయం ఆయన నివాసంలో జరిగిన ఈ భేటీ ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పిలుపును కూడా తిరస్కరించిన జీవన్ రెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకు మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆయన ఇంటికి వెళ్లారు. మీడియాను లోపలికి అనుమతించకుండా, అల్పాహారం చేస్తూ సుమారు గంటన్నర పాటు జీవన్ రెడ్డితో వీరు సుదీర్ఘంగా చర్చలు జరిపారు.మంత్రుల బుజ్జగింపులు – తగ్గని జీవన్ రెడ్డి జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు కాంగ్రెస్ అధిష్టానం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆయనతో గంటల తరబడి చర్చలు జరిపారు. పార్టీలో మీ ప్రాధాన్యత తగ్గదు, తగిన గుర్తింపు ఇస్తాం అని మంత్రులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ, ఆయన మనసు మార్చుకోలేదని తెలుస్తోంది. తన సొంత కేడర్‌కు అన్యాయం జరుగుతున్నప్పుడు పదవుల్లో కొనసాగడం వృథా అని ఆయన మంత్రుల వద్ద కుండబద్దలు కొట్టినట్లు సమాచారం. దాదాపు గంటన్నర పాటు జరిగిన ఈ భేటీ నిష్ఫలమైందని రాజకీయ



వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు జీవన్ రెడ్డిపై కన్నేశాయి. అటు బీఆర్ఎస్ , ఇటు బీజేపీ ఆయనను తమ పార్టీలోకి ఆహ్వానించేందుకు పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లతో జీవన్ రెడ్డి టచ్‌లోకి వెళ్లారని, 25న రాజీనామా చేసిన వెంటనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ ద్వారా గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ కూడా జీవన్ రెడ్డి సీనియారిటీని గౌరవించి, ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. బీజేపీ కూడా ఆయన వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకుడి కోసం గట్టి ప్రయత్నాలే చేస్తోంది. కరీంనగర్ రీజియన్‌లో జీవన్ రెడ్డికి ఉన్న పట్టును గమనించి, ఆయనను తమ వైపు తిప్పుకుంటే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తిరుగుండదని కమలనాథులు భావిస్తున్నారు. మొత్తానికి జగిత్యాల రాజకీయాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠను రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా లేదు" అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మంత్రుల ముందే తన ఆవేదనను వెళ్లగక్కినట్లు సమాచారం. సొంత పార్టీ నేతలకు అన్యాయం చేస్తూ, ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి పెద్దపీట వేయడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. మంత్రులు ఎంత బతిమాలినా జీవన్ రెడ్డి మెత్తబడినట్లు కనిపించడం లేదని సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, కాంగ్రెస్ పార్టీని వీడాలని ఆయన ఇప్పటికే తన నిర్ణయాన్ని తీసేసుకున్నారని తెలుస్తోంది.ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి ప్రాథమిక సభ్యత్వంతో పాటు తన పదవులకు కూడా జీవన్ రెడ్డి రాజీనామా చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఉగాది తర్వాత తన భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పిన ఆయన, బీఆర్ఎస్ వైపు వెళ్తారా? లేక స్వతంత్రంగా ఉంటారా? అనేది సస్పెన్స్‌గా మారింది.

## డొల్ల బడ్జెట్ ...గోల్ మాల్ బడ్జెట్

**అంకెల గారడీతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం.**

**3లక్షల కోట్ల అప్పుచేసి మూడు అంటే మూడు పథకాలు పూర్తిచేయలేని దుస్థితి రేవంత్ రెడ్డిది.**

**తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్ : సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**

**వనపర్తి :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన స్వగృహంలో పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని,రాష్ట్రాన్ని తిరోగమన దిశలో నెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు అన్ని మోసమేనని భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపురితంగా మోసం చేసే బడ్జెట్ నేను చూడలేదని దుయ్యబట్టారు. ఎన్నికల డిక్లరేషన్లో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క వాగ్దానం నిలుపుకోకుండా మహిళలను, వృద్ధులను, దివ్యాంగులను,విద్యార్థినులను,రైతులను,కార్మికులను,ఉపాధి కూలీలను, హరిజన, గిరిజన,బడుగు బలహీన,మైనార్టీ వర్గాలను మోసం చేసి చరిత్రలోకి ఎక్కిందని గౌరవ నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,గంధం.పరంజ్యోతి,గోపాల్ పేట మండల అధ్యక్షులు బాలరాజు, పెబ్బేరు మండలం అధ్యక్షులు వనం.రాములు,కర్రెస్వామి,నాయకులు ధర్మా నాయక్, దేవర్ల. నరసింహ,నాగన్న యాదవ్,నారాయణ నాయక్, జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము,వడ్డే. రమేష్ మంద.రాము,శంకర్ తదితరులు ఉన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు

**ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ సజ్జనార్**

**హైదరాబాద్:** ఈద్ ఉల్ ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ప్రార్థనల అనంతరం ఆయన చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో, ప్రశాంతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ మాసమంతా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగియడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తుల షాపింగ్ అవసరాలకు, ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశామని, అందరి సహకారంతో వేడుకలు విజయవంతంగా సాగాయని వివరించారు. పండుగ ఏర్పాట్లలో సహకరించిన మత పెద్దలకు, ఇతర ప్రభుత్వ విభాగాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తఫ్సీర్ ఇక్బాల్, (అడిషనల్ సిపి – సౌత్ రేంజ్), .డి.జోయల్ డెవిస్ జాయింట్ సిపి ట్రాఫిక్, ఎన్. స్వేతా, (జాయింట్ సిపి – నార్త్ రేంజ్), .ఆర్.వెంకటేశ్వర్లు డిసిపి సిఏఆర్ హెడ్ క్వార్టర్స్, ఎస్. శ్రీనివాస్, (డిసిపి – రాజేంద్ర నగర్ జోన్), అవినాశ్ కుమార్ డిసిపి ట్రాఫిక్ తదితర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చదువుకోమని తల్లి మందలింపు

## ఆత్మహత్యకు పాల్పడిన బాలుడు

**మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పూసల తండాలో పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్న రామదాసు, స్వప్న దంపతుల కుమారుడు పవన్(10), ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాఠశాలకు వెళ్లి చదువుకోమని తల్లి మందలించడంతో, ఈ నెల 11వ తేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రోజులుగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.


## ఆపేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

**సిద్దిపేట :** బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేట నియోజకవర్గానికి మంజూరు చేసిన రూ.1,070 కోట్ల అభివృద్ధి పనులను రేవంత్ రెడ్డి వచ్చాక రద్దు చేశాడని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మీ సిద్దిపేట వెటర్నరీ కాలేజీను కొండగల్ ఎత్తుకపోయినా, మీ అభివృద్ధి పనులను ఆపేసిన అని చెప్పేందుకు సిద్దిపేటకు వస్తున్నావా రేవంత్ రెడ్డి? రద్దు చేసిన రూ.1,070 కోట్ల పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## మూసి తీరంలో అక్రమ సమోసాల దందా

**హైదరాబాద్ :** హైదరాబాద్‌వాసులు ఇష్టమైన చిరుతిండి సమోసా వెనుక దాగి ఉన్న భయంకరమైన నిజం వెలుగులోకి వచ్చింది. పైన కరకరలాడుతూ, లోపల రచిగా అనిపించే సమోసాలు వాస్తవానికి కుళ్లిపోయిన పదార్థాలతో తయారవుతున్నాయే షాకింగ్ నిజాన్ని కుల్సుంపురా పోలీసులు బయటపెట్టారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఆపరిశుభ్ర వాతావరణంలో కల్తీ పదార్థాలతో సమోసాలు తయారు చేస్తున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ రాములు, ఎస్సై నర్సింహ తన టీంతో కలిసి జియాగూడ బైపాస్ రోడ్డులోని మూసీ తీరంలో ఉన్న ఒక షెడ్డుపై ఆకస్మిక దాడి చేశారు. గోల్కొండకు చెందిన అబ్దుల్ రషీద్ (73)అనే వ్యక్తి ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. గత కొంత కాలంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, ఫుడ్ సేఫ్టీ నిబంధనలను తుంగలో తొక్కి ఇక్కడ సమోసాలు తయారీ సాగుతోంది. కేవలం లాభార్జనే ధ్యేయంగా పెట్టుకున్న నిర్వాహకుడు ఐదారుగురు కార్మికులతో కలిసి ఈ అక్రమ కేంద్రాన్ని నడుపుతున్నాడు. పోలీసుల తనిఖీల్లో వెలుగు చూసిన దృశ్యాలు అధికారులనే విస్మయానికి గురి చేశాయి. ఈ కేంద్రంలో వినియోగిస్తున్న పదార్థాలన్నీ అత్యంత నాసిరకమైనవి, అనారోగ్యకరమైనవి. సమోసాలు నింపే మిశ్రమం కోసం కుళ్లిపోయిన కోడిగుడ్లను వినియోగిస్తున్నారు. కాలం చెల్లిన, పదే పదే మరిగించిన కల్తీ వంట నూనెలను ఇక్కడ వాడుతున్నారు. సమోసా తయారీలో ఉపయోగించే ఆలుగడ్డలు, ఇతర కూరగాయలు కూడా కుళ్లిపోయినవేనని పోలీసులు ధ్రువీకరించారు. నిల్వ ఉండిపోయిన పురుగు పట్టిన మైదా పిండిని వినియోగిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెస్తున్నారు. ఈ కేంద్రంలో తయారైన కల్తీ సమోసాలు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కావడం లేదు. జియాగూడ పరిసర ప్రాంతాల్లో అనేక హోటళ్లు, బేకరీలు, వీధి వ్యాపారులకు ఇక్కడి నుంచి పెద్ద మత్తంలో సరకు సరఫరా అవుతోంది. వినియోగదారులు ఆ రుచికి ఆకర్షితులవుతున్నప్పటికీ, లోపల జరుగుతున్న ఈ అక్రమ తంతూ ఎవరికీ తెలియదు. సాధారణంగా ఏదైనా ఆహార పదార్థాల తయారీ కేంద్రం నడపాలంటే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి లైసెన్స్ పొందాలి. కానీ అబ్దుల్ రషీద్ నడుపుతున్న ఈ షెడ్డుకు ఎటువంటి అనుమతులు లేవు. పూర్తి అపరిశుభ్రమైన వాతావరణంలో నేలపైనే పిండిని కలుపుతూ, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా వ్యాపారం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ దాడిలో పోలీసులు పెద్ద మొత్తంలో మైదా, కల్తీ నూనెలు, కుళ్లిన గుడ్లు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు అబ్దుల్ రషీద్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ దందాలో ఇంకా ఎవరి ప్రమేయం ఉంది, ఎక్కడెక్కడికి సరఫరా చేస్తున్నారు అనే కోంలో దర్యాప్తు చేస్తున్నారు.

## భారంగా మారనున్న చికెన్



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ప్రియులకు ఆదివారం భోజనం భారంగా మారబోతోంది. నిన్నటి వరకు సాదాసీదాగా ఉన్న కోడి మాంసం ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. కేవలం ఒక్క రోజులోనే భారీగా ధరలు పెరగడంతో వినియోగదా రులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా ఏపీలో నిన్నటి కంటే ఈరోజు ఏకంగా రూ. 70 అదనంగా పెరగడం గమనార్హం.విజయవాడలో స్కిన్ లెస్ చికెన్ కిలో ధర రూ. 380 నుండి రూ. 400 వరకు పలుకుతోంది. హైదరాబాద్ లో కిలో చికెన్ రూ. 340 నుండి రూ. 350 మధ్య విక్రయిస్తున్నారు. అసలు దీని ధర అడిగితేనే గుండె జారిపోయేలా ఉంది. కిలో నాటుకోడి ఏకంగా రూ. 800 పలుకుతోంది. అంటే దాదాపు మటన్ ధరతో పోటీ పడుతోంది.వ్యాపారులు మరియు పౌల్ట్రీ రైతుల విశ్లేషణ ప్రకారం ఈ పెరుగుదల వెనుక ఐదు కీలక కారణాలు ఉన్నాయి. తీవ్రమైన ఎండల వల్ల కోళ్లు పెద్ద సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. దీంతో మార్కెట్‌లోకి రావాల్సిన సప్లై గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం రంజాన్ పండుగ కావడంతో చికెన్ వినియోగం విపరీతంగా పెరిగింది. పెళ్లిళ్లు, గృహప్రవేశాలు వంటి శుభకార్యాలు ఎక్కువగా ఉండటంతో డిమాండ్ రెట్టింపయింది. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగాయి. అలాగే కోళ్లకు వేసే దానా ధరలు కూడా పెరగడంతో పౌల్ట్రీ రైతులు రేట్లు పెంచక తప్పడం లేదు.

# బిజినెస్

## ప్రీమియర పెట్రోల్ ధర పెంపు



ప్రీమియం పెట్రోల్ ధరలను పెట్రోలియం సంస్థలు పెంచాయి. పవర్ పెట్రోల్ ధరను లీటర్‌కు రెండు రూపాయిలను పెంచినట్లు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పిసిఎల్) ప్రకటించింది. అలాగే, బిపిసిఎల్ స్పీడ్, ఐఓసిఎల్ ఎక్స్‌పి95 వంటి ప్రీమియం పెట్రోల్ ధరలను ఆయా సంస్థలు పెంచాయి. ప్రాంతాన్ని బట్టి లీటరుకు రూ.2.09 నుంచి రూ.2.35 వరకూ ఈ ప్రీమియం పెట్రోల్ ధరను పెంచాయి. శుక్రవారం నుంచే పెరిగిన ధరలు అమల్లోకి వచ్చాయి. సాధారణ పెట్రోల్ ధరల్లో మార్పు లేనట్లు తెలిపింది. అలాగే, ఇండిస్ట్రియల్ డీజిల్ ధర లీటర్‌పై రూ.22 పెరిగింది. సాధారణ డీజిల్ ధరలు యథాతథంగా ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో మూడు రకాలుగా పెట్రోల్ లభిస్తోంది. ఒకటి సాధారణ పెట్రోల్, మరొకటి ప్రీమియం. మూడోది హై ఆక్టేన్ ప్రీమియం. మెరుగైన ఇంజిన్ పనితీరు, మైలేజ్ కోసం వాహనాల్లో ప్రీమియం పెట్రోల్‌ను ఉపయోగిస్తారు. ప్రస్తుత ధరల పెంపు హై-ఆక్టేన్, ప్రీమియం పెట్రోల్ వాడే వినియోగదారులను ప్రభావితం చేస్తుంది. అయితే 'ముడిచమురు సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదు. అదనపు నిల్వలు కూడా మార్గమధ్యంలో ఉన్నాయి. అధికారిక అప్‌డేట్లను విశ్వసించండి' అనిహెచ్‌పిసిఎల్ ప్రకటనలో తెలిపింది.

## టాటా మోటార్స్ కార్ల ధరల పెంపు

ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ 2026 ఏప్రిల్ 1 నుండి తన ప్యాసింజర్ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూపాయి అమాంతం పతనం, ముడి సరుకుల వ్యయాలు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పెరిగిన ముడి సరుకుల వ్యయాలను పాక్షికంగా భర్తీ చేసేందుకు ధరలను పెంచినట్లు కంపెనీ వెల్లడించింది. పెట్రోల్ డీజిల్ వాహనాలపై సగటున 0.5 శాతం వరకు ధరలు పెరగనున్నాయి. ఇప్పటికే కమర్షియల్ వాహనాలపై 1.5 శాతం పెంపును ప్రకటించిన టాటా మోటార్స్, ఇప్పుడు కార్ల ధరలను కూడా పెంచడం సామాన్యుడికి భారంగా మారనుంది. కేవలం టాటా మోటార్స్ మాత్రమే కాకుండా, దేశీయ ఆటోమొబైల్ రంగం మొత్తం ధరల పెంపు దిశగా అడుగులు వేస్తోందని సంకేతాలు వస్తోన్నాయి. జర్మన్ లగ్జరీ కార్ల సంస్థ ఆడి ఇప్పటికే ఏప్రిల్ నుంచి 2 శాతం పెంపును ప్రకటించగా, దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ కూడా ధరల సవరణపై సమీక్ష నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో లోహాల ధరలు పెరగడం, రూపాయి విలువ పతనం వంటి అంశాలు వాహన తయారీ వ్యయాలను పెంచుతున్నాయని, దీనివల్ల రాబోయే రోజుల్లో మరిన్ని కంపెనీలు ధరలను పెంచే అవకాశం ఉందని ఆటోమొబైల్ పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు.

# ఐఫోన్ యూజర్లకు కొత్త టెన్షన్..
# కోట్లాది మందికి పొంచి ఉన్న ముప్పు



ఐఫోన్ వినియోగదారులను వణికించే మరో ప్రమాదకరమైన స్పైవేర్ వెలుగులోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా కోట్ల సంఖ్యలో ఉన్న ఐఫోన్లను లక్ష్యంగా చేసుకుని 'డార్క్ స్వార్డ్' అనే అత్యంత శక్తివంతమైన స్పైవేర్ దాడి చేస్తోందని భద్రతా పరిశోధకులు హెచ్చరించారు. గూగుల్, లుకౌట్, ఐ-వెరిఫై సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన నివేదిక ప్రకారం.. ఈ మాల్వేర్ ఇన్ఫెక్ట్ అయిన వెబ్‌సైట్ల ద్వారా వేగంగా వ్యాపిస్తోందని ఔఊఎం పేర్కొంది. దీని సాయంతో హ్యాకర్లు వినియోగదారుల ఫోన్ల నుండి అత్యంత సున్నితమైన వ్యక్తిగత డేటాను దొంగిలిస్తున్నట్లు నిపుణులు గుర్తించారు.సౌదీ అరేబియా, టర్కీ, మలేషియా, ఉక్రెయిన్ వంటి దేశాల్లోని ప్రముఖ వ్యక్తులే లక్ష్యంగా ఈ దాడులు జరుగుతున్నాయని గూగుల్ వెల్లడించింది. ముఖ్యంగా ఉక్రెయిన్‌కు చెందిన వార్తా వెబ్‌సైట్లు మరియు ప్రభుత్వ సంస్థల సైట్లలో ఈ మాల్వేర్‌ను నిక్షిప్తం చేసినట్లు సమాచారం. ఆ సైట్లను సందర్శించిన వారి ఫోన్ల నుండి సమాచారాన్ని సేకరించేందుకు హ్యాకర్లు దీనిని వాడుతున్నారు. ఈ స్పైవేర్ వెనుక కొన్ని వాణిజ్య సంస్థలతో పాటు, ప్రభుత్వ మద్దతు ఉన్న హ్యాకర్ల హస్తం కూడా ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ఇటీవలే వెలుగులోకి వచ్చిన కొరునా అనే మరో స్పైవేర్‌తో కలిసి ఈ 'డార్క్ స్వార్డ్' పనిచేస్తోంది. ఈ రెండు హ్యాకింగ్ టూల్స్ కలిస్తే క్రిప్టోకరెన్సీ వాలెట్లను ఖాళీ చేయడంతో పాటు, ఫోన్‌లోని పూర్తి వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకర్ల చేతుల్లో పెట్టగలవని పరిశోధకులు చెబుతున్నారు. అయితే.. ఈ మాల్వేర్ తాజా ఐఓఎస్ వెర్షన్లపై ప్రభావం చూపనప్పటికీ, ఐఓఎస్ 18 (తిూా 18) వెర్షన్ వాడుతున్న ఫోన్లపై సమర్థవంతంగా పనిచేస్తోంది. ప్రస్తుతానికి మార్కెట్లో దాదాపు పావు వంతు ఐఫోన్లు పాత ఓఎస్ వెర్షన్లపైనే నడుస్తుండటంతో ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉంది. గతంలో కూడా ఆపిల్ పరికరాల్లో ఇలాంటి భద్రతా లోపాలు తలెత్తాయి. గత ఏడాది మే నెలలో ఎయిర్ ప్లే ఫీచర్‌లోని లోపాన్ని ఉపయోగించుకుని ఒకే వైఫై నెట్‌వర్క్‌లో ఉన్న డివైజ్‌లను హ్యాక్ చేసే అవకాశం ఉందని గుర్తించారు. అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలో కూడా అత్యంత అధునాతన దాడుల ద్వారా లాక్ చేసిన ఐఫోన్లలో 'యూఎస్‌బీ రెస్ట్రిక్టెడ్ మోడ్'ను నిలిపివేసే ప్రయత్నం జరిగిందని ఆపిల్ స్వయంగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఐఫోన్ వినియోగదారులు తమ ఫోన్లను వెంటనే లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ వెర్షన్‌కు అప్‌డేట్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## టెలికాం రంగంలో కీలక పరిణామం..
# వొడాఫోన్ ఐడియాలో కలవనున్న బిఎస్ఎన్ఎల్!




ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నెట్‌వర్క్ పరిధిని మరింత విస్తరించుకోవాలనే లక్ష్యంతో వోడాఫోన్ ఐడియా ప్రభుత్వ రంగ సంస్థ ఖాఔఒ చేతులు కలుపబోతోంది. ఈ రెండు సంస్థలు తమ వద్ద ఉన్న టెలికాం టవర్లు, ఆప్టికల్ ఫైబర్ స్పెక్ట్రమ్ వంటి వనరులను ఒకరికొకరు పంచుకోవడంపై చర్చలు ప్రారంభించాయి. మౌలిక సదుపాయాలను పంచుకోవడం వల్ల నెట్‌వర్క్ నిర్వహణ వ్యయం గణనీయంగా తగ్గుతుందని, ఇది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రెండు సంస్థలకు ఎంతో ఊరటనిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఖాఔఒ నెట్‌వర్క్ బలంగా ఉండగా.. పట్టణ ప్రాంతాల్లో వొడాఫోన్ ఐడియా మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయి. ఈ ఒప్పందం కుదిరితే రెండు సంస్థల వినియోగదారులకు మెరుగైన సిగ్నల్, డేటా సేవలు అందుతాయి. జియో, ఎయిర్‌టెల్ వంటి దిగ్గజ సంస్థలతో పోటీ పడటానికి ఈ సహకారం అత్యంత కీలకం కానుంది. అయితే, ఈ ఒప్పందంపై తుది నిర్ణయం పూర్తిగా వాణిజ్యపరమైన అంశాలపై ఆధారపడి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వోడాఫోన్ ఐడియా సుమారు 20.5 కోట్ల మేర వినియోగదారులను కలిగి ఉంది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ టెలికాం ఆపరేటర్‌గా కొనసాగుతోంది. ఇందులో యాక్టివ్ కస్టమర్లు 19.3 కోట్లుగా ఉంగా.. మార్కెట్ వాటా 17.5 శాతం నుంచి 18 శాతం ఉంది. గత కొన్ని ఏళ్లుగా జియో, ఎయిర్‌టెల్ నుంచి ఎదురవుతున్న తీవ్ర పోటీ వల్ల వోడాఫోన్ ఐడియా ప్రతి నెలా సగటున 10 లక్షల నుంచి 20 లక్షల వరకు వినియోగదారు లను కోల్పోతూ వస్తోంది. వోడాఫోన్ ఐడియా వినియోగదారులలో మెజారిటీ భాగం ఇంకా 4జీ నెట్‌వర్క్‌లోనే ఉన్నారు. ఇటీవల నిధుల సేకరణ తర్వాత 5ఉ సేవలను విస్తరించడం ద్వారా వినియోగదారులను నిలుపుకోవాలని సంస్థ ప్రయత్నిస్తోంది. ఇక ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఖాఔఒకు సుమారు 9.5 కోట్లు మంది వినియోగదారులు ఉండగా, మార్కెట్ వాటా 8 శాతం నుంచి 8.5 శాతంగా ఉంది. వైర్డ్ బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లు 40 లక్షలకు పైగా ఉండటం విశేషం.

# 'వస్తారు కోట్లు పట్టుకెళ్తారు.. ప్రయోజనమెవరికీ'!



ఐపీఎల్ 2026 సీజన్ మరో వారం రోజుల్లో మొదలుకానుంది. కానీ ఐపీఎల్‌లో ఈసారి ఆటగాళ్ల గాయాల సమస్యలు పెరిగిపోయాయి. ముఖ్యంగా వేలంలో కోట్ల ధర పలికిన విదేశీ ఆటగాళ్ల గాయాలు, వ్యక్తిగత కారణాలతో లీగ్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానుండడం ఆయా ఫ్రాంచైజీలపై ప్రభావం చూపనుంది. ఇప్పటికే సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమిన్స్ వెన్ను గాయం నుంచి కోలుకోకపోవడంతో సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కమిన్స్ అందుబాటులో ఉండడం లేదు. దీంతో అతడి స్థానంలో ఇషాన్ కిషన్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తూ ఎస్ఆర్‌హెచ్ నిర్ణయం తీసుకుంది. మరోవైపు డిఫెండింగ్ చాంపియన్ రాయల్‌చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) స్టార్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ కూడా గాయంతో దూరమయ్యాడు. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్‌కు గాయాల బెడద తగిలింది. ఆ జట్టు స్టార్ మిచెల్ స్టార్క్ గాయంతో సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా క్రికెట్ ఆస్ట్రేలియాపై విమర్శలు చేశాడు. 'మిచెల్ స్టార్క్ సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం లేదని తెలిసింది. ఇప్పటికే జోష్ హాజిల్‌వుడ్, పాట్ కమిన్స్‌లు దూరమయ్యారు. తాజాగా స్టార్క్ గాయంతో బాధపడుతున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) పేర్కొంది. కానీ నిజానికి అతను ఫిట్‌గా ఉన్నప్పటికీ సీఏ మాత్రం ఏవో సాకులు చెప్పి అతన్ని ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడకుండా చూస్తుంది. స్టార్క్ టీ20 క్రికెట్‌కు ఎప్పుడో వీడ్కోలు పలికాడు. మరి రెండు నెలలుగా స్టార్క్ విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా ఏం చేసినట్లు? అంతేకాదు స్టార్క్ యాషెస్ సిరీస్ తర్వాత మళ్లీ మ్యాచ్‌లు ఆడలేదు. అయితే భారత్‌తో ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ నేపథ్యంలో మొదట విశ్రాంతి తీసుకోమని పేర్కొన్న సీఏ ఆ తర్వాత మాట మార్చి ఐపీఎల్‌కు అందుబాటులో ఉంటాడని తెలిపింది. కానీ ఇప్పుడెందుకు ఇలా ప్రవర్తిస్తుందో అర్థం కావడం లేదు. ఇక న్యూజిలాండ్ బౌలర్ లోకీ ఫెర్గూసన్ విషయం నన్ను మరింత ఆశ్చర్యపరుస్తోంది. గాయం లేనప్పటికీ కుటుంబంతో కొంత సమయం గడిపేందుకు ఫెర్గూసన్ ఐపీఎల్‌లో తొలి ఏడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడం లేదని తెలిసింది. ఇది దారుణమైన అంశం. ప్రస్తుతం ఫెర్గూసన్ సౌతాఫ్రికాతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతున్నాడు. అది ముగియగానే తన కుటుంబంతో గడిపేందుకు న్యూజిలాండ్ వెళ్లనున్నాడు. అది అతని వ్యక్తిగత విషయం కావొచ్చు, కానీ ఐపీఎల్‌లో ఒక జట్టుకు ఆడుతూ ఏడు మ్యాచ్‌ల తర్వాత జట్టులో చేరి రూ.కోటి తీసుకొని వెళ్లిపోతాడు. కానీ దీనివల్ల ఎవరికీ ప్రయోజనం? ప్రతీ ఐపీఎల్‌లో ఇది సర్వసాధారణంగా కనిపిస్తూనే ఉంది.' అని వెల్లడించాడు.

## రాములోరి సన్నిధిలో లక్నో క్రికెటర్లు..
# అన్ని విజయాలే సిద్ధించాలని పూజలు..!

ఐపీఎల్‌కు కౌంట్‌డౌన్ మొదలవ్వడంతో ఇప్పటికే పలు ఫ్రాంచైజీల ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చుతున్నారు. ఆర్సీబీ, చెన్నై సూపర్ కింగ్స్ క్రికెటర్లు ప్రాక్టీస్ ముమ్మరం చేయగా.. లక్నో సూపర్ జెయింట్స్ సైతం మైదానంలోకి దిగనుంది. పంతొమ్మిదో సీజన్‌లో కొత్త జెర్సీతో ఆడనున్న లక్నో జట్టు.. టోర్నీ సన్నద్ధతకు ముందు అయోధ్యలోని రామజన్మ భూమిని దర్శించుకుంది. శనివారం కెప్టెన్ రిషభ్ పంత్ ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా సహా క్రికెటర్లు రాములోరి దీవెనలు తీసుకున్నారు. పంతొమ్మిదో సీజన్‌ను గొప్పగా ఆరంభించాలనే ఉద్దేశంతో లక్నో సూపర్ జెయింట్స్ ఆటగాళు రాముడి ఆలయాన్ని సందర్శించారు. దేవుడి ఆశీస్సులతో టోర్నీలో ఇరగదీసేందుకు సిద్ధమవుతున్నారు. శనివారం తమ టీమ్ అయోధ్య రాముడిని దర్శించుకున్న ఫోటోలను లక్నో ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో పంచుకుంది. 'రాముడికి ప్రార్థనలు చేయడం కొత్తమే కాదు. ఐపీఎల్ కొత్త సీజన్ ప్రారంభం కాబోతున్న వేళ.. మా జట్టు ఆటగాళ్లందరు ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆ రాముడి ఆశీర్వాదం ఉంటే అన్నీ అనుకూలంగా జరుగుతాయి' అని సంజీవ్ గొయెంకా ఏఎన్ఐతో తెలిపాడు. ఐపీఎల్‌లో మూడుసార్లు ప్లే ఆఫ్స్ వరకూ పరిమితమైన లక్నో సూపర్ జెయింట్స్ గత సీజన్‌లో తీవ్రంగా నిరాశపరిచింది. రిషభ్ పంత్ కెప్టెన్సీలో ఆరే విజయాలతో నాకౌట్‌కు ముందే నిష్క్రమించింది. అయితే.. ఈసారి కొత్త జెర్సీతో ఆడనున్న లక్నో మైదానంలో చెలరేగిపోవాలనుకుంటోంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఏప్రిల్ 11న మ్యాచ్‌తో లక్నో టోర్నీలో అడుగు పెట్టనుంది.




# స్పోర్ట్స్

## ఐర్లాండ్‌తో రెండు టీ20లు..
## షెడ్యూల్ రిలీజ్ చేసిన బీసీసీఐ



**ముంబై:** టీ20 వరల్డ్ చాంపియన్స్ టీమిండియా.. జూన్‌లో ఐర్లాండ్‌తో రెండు మ్యాచ్‌లు ఆడనున్నది. దీనిపై ఇవాళ బీసీసీఐ ప్రకటన రిలీజ్ చేసింది. జూన్ 26, 28 తేదీల్లో ఆ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. ఆ రెండు మ్యాచ్‌లు బెల్‌ఫాస్ట్ వేదికగా జరగనున్నాయి. 2007 తర్వాత మళ్లీ బెల్‌ఫాస్ట్ మైదానంలో ఇండియన్ జట్టు టీ20 మ్యాచ్ ఆడనున్నది. టీమిండియా సీనియర్ జట్టు జూన్‌లో ఐర్లాండ్‌కు వెళ్లనున్నట్లు బీసీసీఐ తన ప్రకటనలో వెల్లడించింది. అయితే ఇప్పటి వరకు గత ఎనిమిదేళ్లలో మూడు సార్లు ఐర్లాండ్‌లో భారత్ పర్యటించింది. 2018, 2022, 2023 సంవత్సరాల్లో ఐర్లాండ్ టూరుకు ఇండియా వెళ్లింది. కానీ బెల్‌ఫాస్ట్‌లో 2007 తర్వాత ఆడడడం ఇదే మొదటిసారి అవుతుందని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. భారత్ టూరు గురించి రెండు రోజుల క్రితమే ఐర్లాండ్ డైరెక్టర్ గ్రాహమ్ వెస్ట్ కన్ఫర్మేషన్ ఇచ్చారు. జూన్‌లో ఆఫ్ఘనిస్తాన్‌తో ఓ టెస్టు మ్యాచ్, మూడు వన్డేలు ఆడిన తర్వాత భారత జట్టు ఐర్లాండ్ వెళ్తుంది. ఆఫ్ఘన్‌తో సిరీస్ జూన్ 20 నాటికి ముగుస్తుంది. ఇక ఇంగ్లండ్ పర్యటన కన్నా ముందే ఐర్లాండ్‌లో రెండు టీ20 మ్యాచ్‌లను ఇండియా ఆడనున్నది. జూలై ఒకటి నుంచి 19 వరకు ఇంగ్లండ్‌తో 5 టీ20లు, మూడు వన్డేలు ఇండియా ఆడనున్న విషయం తెలిసిందే.



## వరుస ఫ్లాప్స్ తర్వాత స్పీడ్ పెంచిన నితిన్... మూడు కొత్త ప్రాజెక్టులతో సక్సెస్ ట్రాక్‌పైకి

టాలీవుడ్ హీరో నితిన్ ప్రస్తుతం తన కెరీర్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది. నితిన్ 2002లో తేజ దర్శకత్వంలో వచ్చిన 'జయం' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకున్ననితిన్ ఆ తర్వాత 'దిల్', 'సై' సినిమాలతో యూత్‌కు దగ్గరయ్యారు. అయితే మధ్యలో వరుస ఫ్లాప్స్‌తో సతమతమవుతున్న సమయంలో 2012లో వచ్చిన 'ఇష్క్' ఆయన కెరీర్‌కు మళ్లీ ఊపిరి పోసింది. అదే ఊపులో 'గుండె జారి గల్లంతయ్యిందే', 'హార్ట్ ఎటాక్', 'అ ఆ', 'భీష్మ' వంటి విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన స్థాయిని నిరూపించారు. ముఖ్యంగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో వచ్చిన 'అ ఆ' నితిన్ కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది. అలాగే 'భీష్మ' కూడా ఆయనకు పెద్ద హిట్‌గా నిలిచింది. అయితే ఆ తర్వాత వచ్చిన చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో, ఈసారి కథల ఎంపికలో నితిన్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.





## ఇది సినిమా కాదు.. ప్రేక్షకుల సహనానికి పరీక్ష.. 'ధురంధర్ 2'పై నటి రమ్య విమర్శలు!

బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ హీరోగా వచ్చిన 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధిస్తున్నప్పటికీ మరోవైపు విమర్శలను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా అధికార పార్టీ బీజేపీ ప్రచార చిత్రమని ఇప్పటికే పలువురు ప్రముఖులతో పాటు నటులు ప్రకాశ్ రాజ్, మలయాళ దర్శకుడు దేవదత్ షాజీ తదితరులు ఈ సినిమా ఉద్దేశిస్తూ పరోక్షంగా కామెంట్లు చేశారు. అయితే తాజాగా కన్నడ నటి, మాజీ ఎంపీ రమ్య కూడా స్పందిస్తూ.. ఈ సినిమాపై విమర్శలు గుప్పించారు. రమ్య ఎక్స్ వేదికగా ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ఇప్పుడే 'ధురంధర్ 2' చూశాను.. బాబోయ్.. ఎంతో కంటెంట్ ఉన్న ఒక కథను ప్రేక్షకుల సహనానికి పరీక్షగా ఎలా మార్చాలో ఈ సినిమా ద్వారా నేర్చుకోవచ్చు. ఈ సినిమా చూస్తుంటే అసలు ముగింపు లేని ఒక బోరింగ్ సబ్జెక్ట్ చదువుతున్నట్లు ఉంది. ఒకానొక దశలో మన మెదడు పనిచేయడం ఆగిపోయి, స్క్రీన్ మీద జరుగుతున్న ఘోరాన్ని చూసి విరక్తితో నవ్వొస్తుంది. మీకు నిజంగా ఈ సినిమా చూడాలని ఉంటే, దయచేసి థియేటర్‌కు వెళ్లి మీ సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దు. ఇది కేవలం ఓటీటీలో చూస్తూ, మధ్యలో ఫోన్ స్క్రోల్ చేస్తూ, అసలు నా జీవితం ఎటు వెళ్తోంది? అని ప్రశ్నించుకోవడానికి పనికొచ్చే సినిమా మాత్రమే. దర్శకత్వం, డైలాగులు, ఎడిటింగ్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, యాక్టింగ్.. ఇలా అన్నీ కూడా చాలా నాసిరకంగా ఉన్నాయి. మార్చి 19న రిలీజ్ డేట్ ఉందని వీరికి ఎవరూ చెప్పలేదా? లేక అంతా చెత్తగా ఉందని తెలిసినా "పర్లేదులే.. పంపించేయండి" అని రిలీజ్ చేసేశారా? అనిపిస్తుంది. 'ధురంధర్' మొదటి భాగం చూస్తున్నప్పుడు థియేటర్లో ఈలలు, చప్పట్లు, ఒక రకమైన ఎనర్జీ ఉండేవి. కానీ సెకండ్ పార్ట్‌లో ప్రేక్షకులు అస్సలు కనెక్ట్ అవ్వలేదు. థియేటర్ అంతా ఒక రకమైన నిరాశ స్పష్టంగా కనిపిస్తోంది. ఇక రణవీర్ సింగ్ ఈ సినిమాను తన భుజాలపై మోశారు అని అంటున్న వారికి నాదొక ప్రశ్న.. ఆయన అసలు ఏం మోశాడు? నాకు అక్కడ కేవలం ఆయన జుట్టు మాత్రమే కనిపించింది. మొదటి భాగంలో ఆ జుట్టుకు ఒక పర్సనాలిటీ, ఒక క్యారెక్టర్ ఉండేది. కానీ ఇందులో అది ప్రతి సీన్‌ను అడ్డుకుంటూ పిచ్చిగా ఉంది. బహుశా ఆ జుట్టుకు 'బెస్ట్ సపోర్టింగ్ రోల్' నామినేషన్ ఇవ్వాలేమో. సినిమాలో హింస గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఇది సినిమా లాగా లేదు..




## ఆకట్టుకుంటున్న బ్యాండ్ మేళం ట్రైలర్

కోర్టు చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న రోషన్, శ్రీదేవి తాజాగా బ్యాండ్ మేళం అనే చిత్రంలో జంటగా నటించారు. ఈ సినిమాను మార్చ్ 26న విడుదల చేయనున్నారు.దాంతో ఈరోజు ఉదయం చిరంజీవి గారి చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుంది. ఈ ట్రైలర్‌లో గ్రామీణ నేపథ్యంలో సాగే కథను వినోదాత్మక సన్నివేశాలతో ఆసక్తికరంగా చూపించారు. రోషన్ తన నటనతో మెప్పించగా, శ్రీదేవి నటన, అందంతో ఆకట్టుకుంది. ట్రైలర్‌లో కామెడీ, ఎమోషన్, ప్రేమ అంశాలు సమానంగా కనిపించాయి. ఈ చిత్రానికి సతీష్ జవ్వాజి దర్శకత్వం వహించగా, ప్రముఖ కథ రచయిత కోన వెంకట్ నిర్మించారు. ఈ ట్రైలర్‌ను ప్రజెంట్ చేసిన విధానం, ఇందులో వచ్చిన నేపథ్య సంగీతం అన్నీ కలగలిపి ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలను రేకెత్తిస్తున్నాయి. మరి కోర్టు మూవీతో మంచి సక్సెస్ అందుకున్న ఈ జంట 'బ్యాండ్ మేళం'తో కూడా అదే ఇంపాక్ట్‌ను చూపిస్తుందేమో చూడాలి. ఈ చిత్రాన్ని మొదట మార్చ్ 13న విడుదల చేయాలని అనుకున్నారు. అందుకు అనుగుణంగా పెద్ద ఎత్తున ప్రచారాలను కూడా నిర్వహించారు. కానీ సడన్గా పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కిన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించడంతో ఈ మూవీ బృందం వెనక్కు తగ్గి సినిమా విడుదలను పోస్ట్ పోన్ చేసుకుంది. అలా దాదాపు ఈ సినిమా మొదట అనుకున్న దానికంటే రెండు వారాలు ఆలస్యంగా విడుదల అవుతుంది. దానితో ఈ మూవీ బృందం వారు ఈ రెండు వారాల్లో కూడా ప్రమోషన్లను గట్టిగానే నిర్వహించారు. అది కూడా ఈ సినిమాకు కాస్త ప్లస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## త్వరలో పెళ్లి? మొహమాటమే లేదన్న హీరో

ఇప్పటివరకు తేజ సజ్జాను హీరోగానే చూశాం.. కానీ త్వరలో అతడిని ఓ హోస్ట్‌గానూ చూడబోతున్నాం. బాలీవుడ్‌లో వచ్చిన ద ట్రైటర్ షో త్వరలోనే తెలుగులోనూ రానుంది. సెలబ్రిటీలు పాల్గొనే ఈ షోకి తేజ సజ్జా వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని అమెజాన్ ప్రైమ్ అధికారికంగా వెల్లడించింది.

మొహమాటం లేదు

ఇదిలా ఉంటే తాజాగా ఓ ఈవెంట్‌లో తేజ సజ్జా పెళ్లి వార్తలపై స్పందించాడు. త్వరలోనే నా పెళ్లి జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. అందులో నిజం లేదు. ఏదైనా ఉంటే నేనే చెప్తాను. ఒకవేళ పెళ్లి చేసుకుంటే నిర్మొహమాటంగా సిల్వర్ జ్యువెలరీ వేసుకుని మరీ ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాను. ఇకపోతే ఇక్కడ స్వయంవరం జరగడంలేదు, కాబట్టి నా పెళ్లి గురించి చర్చ వద్దు అని చెప్పాడు.

టాలీవుడ్‌లో పెళ్లి సందడి

కాగా ఈ ఏడాది ప్రారంభంలోనే పలువురు సెలబ్రిటీలు పెళ్లిపీటలెక్కారు. విజయ్ దేవరకొండ- రష్మిక మందన్నా ఫిబ్రవరి 26న వివాహం చేసుకున్నారు. అల్లు అర్జున్ సోదరుడు, హీరో శిరీష్ మార్చి 6న పెళ్లి చేసుకున్నాడు. కొంతంకాలంగా ప్రేమలో ఉన్న నయనికా రెడ్డి మెడలో మూడు ముళ్లు వేశాడు. తాజాగా బిగ్‌బాస్ బ్యూటీ పునర్నవి భూపాలం కూడా వైవాహిక బంధంలో అడుగుపెట్టింది. అటు బెల్లంకొండ శ్రీనివాస్ కూడా ఇటీవలే తనకు కాబోయే భార్యను పరిచయం చేశాడు.



## ఓటీటీలో చూడకపోతే చాలా మిస్ అయినట్టే



కొంతమంది స్టార్ హీరోలు నటించిన సినిమాలతో పోలిస్తే పెద్దగా అంచనాలు లేని చిన్న సినిమాలు ఈ మధ్యకాలంలో ఓటీటీలో పెద్ద స్థాయిలో ఇంపాక్ట్ చూపిస్తున్నాయి.ఓ లేడీ ఓరియంటెడ్ చిత్రం ప్రస్తుతం డిజిటల్ ప్లాట్ ఫామ్ లో అద్భుతమైన రికార్డులను సొంతం చేసుకుంటుంది. ఇంతకు ఆ సినిమా ఏది అనుకుంటున్నారా? ఆ చిత్రం పేరు మేడ్ ఇన్ కొరియా. ఇందులో 'ఓజీ' బ్యూటీ ప్రియాంక అరుల్ మోహన్ ప్రధాన పాత్రలో నటించింది. ఈ ముద్దుగుమ్మ నటించిన మొదటి లేడీ ఓరియంటెడ్ చిత్రం ఇదే కావడం విశేషం. ఇందులోని ఈమె నటనకు మంచి ప్రశంసలు దక్కుతున్నాయి. ఈ సినిమా థియేటర్లలో కాకుండా నేరుగా నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ తమిళ చిత్రం 2026 మార్చి 12 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది. చిన్నప్పటి నుండి కొరియా వెళ్లాలని ఎంతో ఆశ ఉన్న అమ్మాయి ఒక అబ్బాయితో ప్రేమలో పడుతుంది. కొరియా వెళ్ళాక అతడు మోసం చేశాడని తెలుసుకొని బాధపడి, ఆ తర్వాత తనకు నచ్చిన దేశంలో ఎలా జీవితాన్ని ముందుకు సాగించింది అనే పాయింట్ తో ఈ చిత్రం ముందుకు సాగుతుంది. చాలా సింపుల్ స్టోరీ లైన్ అయినా కూడా ఈ చిత్రాన్ని దర్శకుడు కార్తీక్ అద్భుతంగా డీల్ చేశాడు. చాలామంది దీనిపై మంచి ఫీల్ గుడ్ చిత్రమని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ చిత్రానికి జనాల నుండి మంచి రెస్పాన్స్ వస్తుండడంతో 'నెట్‌ఫ్లిక్స్'లో ఈ మూవీ ఇండియాలో నెంబర్ 1 స్థానంలో ట్రెండ్ అవుతుంది. ఈ మధ్యకాలంలో భారీ క్రేజ్ ఉన్న సినిమాల ఓటీటీ ఎంట్రీ లేకపోవడంతో మరికొంత కాలం పాటు ఈ సినిమా ఇంపాక్ట్ ఇలాగే కొనసాగుతుందని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,